17వ వసంతంలోకి
సూర్య
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
ఆదివారం 11 ఫిబ్రవరి 2024
పేజీలు : 9

## ఈవీఎంల గిడ్డంగిని సందర్శించిన జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి



వికారాబాద్‌జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 10)ః బియు, వీవీ ప్యాట్లు, సి.యూ. మొదటి స్థాయి పరిశీలన క్షుణ్ణంగా చేపట్టడం జరుగుతుందని వికారాబాద్ జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి తెలిపారు. శనివారం వికారాబాద్ పట్టణ కేంద్రంలోని ఈవీఎంల గిడ్డంగిని సందర్శించి బి,యు, వీవీ ప్యాట్లు, సి.యూ ల మొదటి స్థాయి పరిశీలనను తనిఖీ చేస్తూ వివిధ విషయాలను కలెక్టర్ ఎన్నికల సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మిగతా 3లో

## పేదల ఇళ్లకు పెద్దదిక్కు ఉప్పల

### ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మాణానికి ఆర్థిక సాయం



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 10) : సాయం ఎలాంటిదైనా వెంకటేష్ సార్‌ను అడిగితే చాలు... అది తీరిపోయినట్లే... అనేది ఇప్పుడు కల్వకుర్తి నియోజకవర్గంలోని అన్ని మండలాల ప్రజల నోళ్లల్లో నాటే మాట. ఈ క్రమంలోనే శనివారం నాడు తలకొండపల్లి మండల పరిధిలోని వెంకట్రావుపేట గ్రామానికి చెందిన కమటం యాదయ్య, తోట తిరుపతయ్య తమకున్న దాంట్లో ఇళ్లు నిర్మించుకునేందుకు పనులు ప్రారంభించారు. ఇలా వారు చేస్తున్న ప్రయత్నానికి తనవంతు సాయంగా ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మన్, తలకొండపల్లి జెడ్పీటీసీ ఉప్పల వెంకటేశ్ తమ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇండ్ల నిర్మాణాకి తనవంతు సాయంగా ఆ నిరుపేద కుటుంబాలను ఆదుకున్నారు. ఆర్థిక స్తోమత లేక స్లాబ్ వరకు కొనసాగిన పనులు మధ్యంతరంగా ఆగిపోయే పరిస్థితుల్లో స్లాబ్ కోసం తన ట్రస్టు ద్వారా సీకులు, సిమెంటు వితరణ చేశారు. ఆ కుటుంబ సభ్యులు వెంకటేశ్‌కు ధన్యవాదాలు తెలుపుతూ... ఆనందంతో తబ్బుబ్బయ్యారు. ఈ కార్యక్రమంలో వెంకట్రావుపేట్ మాజీ సర్పంచ్ హైమావతి రమేష్ ,బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు కళ్యాణ్ కార్ రాజు, వార్డు నెంబర్ అసత్, నాయకులు జరుపుల కిషన్, అశ్రప్. పాండురంగయ్య, విష్ణు, అశోక్, వార్డ్ నెంబర్లు పాల్గొన్నారు.

## ప్రత్యేకాధికారులకు 'పంచాయతీ'లు

2లో

## రాత్రి వేళ

### భూమి పరిశీలనకు వెళ్లిన అధికారులు

**- అడ్డుకున్న గిరిజనులు -సర్వే నం 51,62 భూముల పరిశీలనకు వెళ్లిన ఆర్డీవో, తహసీల్దార్**



పరిగి,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 10)ఃపరిగి మండల పరి ధిలోని జీడి గడ్డ తండా లో సర్వే నం 51, 62 లో పది ఎకరాల భూమి సీనింగ్ పట్టా నా లేక లావని పట్టానా అనే కోణంలో పరిశీలించడానికి వెళ్లిన ఆర్డీవో, తహసీల్దార్ లను తండా వాసులు అడ్డుకుని ఆందోళన చేశారు. మిగతా 3లో

### కొత్తగాడి హాస్టల్‌లో వందలాది మంది

# విద్యార్థినులకు అస్వస్థత!

- హాస్టల్‌లో పారిశుద్ధ్యం అస్తవ్యస్తం
- హాస్టల్‌లో 30 మంది విద్యార్థినిలకు జాండీస్ వ్యాధి
- మరో 250 మందికి పైగా వ్యాధి లక్షణాలు
- వ్యాధి సోకిన విద్యార్థినులను ఇంటికి తీసుకెళ్లిన తల్లిదండ్రులు
- హాస్టల్‌లో అపరిశుభ్రతే వ్యాధులు సోకడానికి కారణం అంటున్న తల్లిదండ్రులు
- పట్టించుకోని సంబంధిత అధికారులు





వికారాబాద్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 10)ః వికారాబాద్ జిల్లా కేంద్రంలో ఉన్న తెలంగాణ సోషల్ వెలిఫేర్ రెసిడెన్షియల్ బాలికల హాస్టలోని విద్యా ర్థినిలు వ్యాధులతో అల్లాడి పోతున్నారు. ప్రతి ఏడాది ఈ హాస్టల్‌లో ఏదో ఒక సంఘటన జరుగు తూనే ఉంటుంది. తాజాగా ఆ హాస్టల్ లో ఒకే సారి 200 నుండి 300 వందల మంది విద్యార్థులకు పైగా జాండీస్ (కళ్లుపసకల)వ్యాధి సోకడంతో భయాం దోలనకు గురవుతున్నారు. గత నెల క్రితం 30 మం దికి పైగా విద్యార్థినిలకు ఆ వ్యాధి సోకిందని నిర్ధారణ కావడంతో పాటశాల యాయజమాన్యం గోప్యంగా ఉంచి విద్యార్థుల దండ్రులకు సమాచారం ఇచ్చి ఇంటికి పంపించేశారు. మిగతా 3లో

## అనుమతులు లేని... కంకర మిల్లుల కూల్చివేత!





రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 10) : అక్రమంగా వెలసిన కంకర మిల్లులపై మైనింగ్ అధికారులు కొరడా ఝులిపించారు. శనివారం ఒక్కరోజే నిబంధనలకు విరుద్ధంగా పని చేస్తున్న స్టోన్ క్రషర్లపై చర్యలు తీసుకున్నారు. వాటన్నింటినీ జేసీబీల సాయంతో కూల్చిపారేశారు. ఇవ్వన్ని దాదాపు నెహ్రూ ఔటర్ రింగ్‌రోడ్డు సమీపంలోని వట్టినాగులపల్లి, గోపన్‌పల్లి తండా, కోకాపేట వంటి గ్రామాల్లో ఎలాంటి అనుమతులు లేకుండా కొనసాగుతున్నాయి. మొత్తంగా ఎనిమిది స్టోన్ క్రషర్ల (కంకర మిల్లులు)ను రంగారెడ్డి జిల్లా మైనింగ్ శాఖ ఏడీ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, రాయల్టీ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, జిల్లా పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ వెంకటనర్సులు తమ సిబ్బందితో కలిసి జేసీబీల సహాయంతో కూల్చివేయించారు. మూడు గ్రామాల్లో కొనసాగిన 23 స్టోన్ క్రషర్లలో 15 క్రషర్ మిషన్ల యజమానులు స్వచ్ఛందంగా వారికివారే తొలగించుకోగా, మిగిలిన ఎనిమిదింటి కంకర మిల్లుల యజమానులు అధికారులు ఇచ్చిన నోటీసులకు స్పందించలేదు. వెకెట్ చేయకపోతే కూల్చివేస్తామనే అధికారుల హెచ్చరికలనూ లెక్కచేయకపోవడంతో శనివారం నాడు జేసీబీల సహాయంతో పూర్తిగా వాటన్నింటినీ నేలమట్టం చేసినట్లు అధికారులు తెలిపారు. రాయల్టీ ఎగ్గొట్టడంతో పాటు కాలుష్యానికి కారణమైన ఈ స్టోన్ క్రషర్లపై అధికారులు చర్యలు తీసుకోవడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

# ప్రత్యేకాధికారులకు 'పంచాయతీ'లు

- ఇక నుంచి డబుల్ రోల్ నిర్వహించనున్న అధికారులు
- స్పెషల్ ఆఫీసర్, సెక్రెటరీకి జాయింట్ చెక్‌పవర్
- పంచాయతీల్లో అత్యవసర పనులకే అవకాశం




మంచాల, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 10) : గ్రామపంచాయతీల్లో ప్రత్యేక అధికారుల పాలన మొదలైంది. ఈ నెల 1వ తేది వరకే సర్పంచ్‌ల పదవీకాలం ముగిసింది. మండలంలోని 23 గ్రామపంచాయతీలలో ప్రత్యేక అధికారులకు బాధ్యతలు అప్పగించగా, బాధ్యతలు స్వీకరించారు. సర్పంచ్‌ల పదవీ కాలం ముగిసేలోపే ఎన్నికలు నిర్వహించాల్సి ఉండగా.. నూతనంగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అధికారుల పాలనవైపే మొగ్గు చూపింది. ప్రత్యేక అధికారులు ఇక నుంచి మాతృశాఖతో పాటు అదనంగా అప్పగించిన జీపీల విధులు కార్యదర్శి భాగస్వామ్యంతో నిర్వర్తించాల్సి ఉంటుంది. ప్రభుత్వం అమలు చేయడంతో పాటు ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనపై దృష్టి సారించాల్సి ఉంది.

★ సొంత డబ్బు ఖర్చు చేసేవారు..

సర్పంచ్‌లు పదవిలో కొనసాగినంత కాలం ప్రజా సేవలో వెనుకడుగు వేయకుండా అభివృద్ధి పనుల కోసం సొంత డబ్బు ఖర్చు చేశారు. సర్పంచ్‌లు మాజీలైన వారు చేసిన పనులకు ఇంకా ఎంబీ రికార్డులు కాలేదని వాపోతున్నారు. బాధ్యతలు తీసుకున్న ప్రత్యేక అధికారులు మాత్రం ప్రభుత్వం డబ్బులు ఇస్తేనే పనులు చేసే అవకాశం ఉంది.

★ పాలన సవాళ్లే....

జీపీలకు నియమితులైన ప్రత్యేక అధికారులకు పాలన సవాళ్లుగా మిగలనుంది. సర్పంచ్‌లకు ఉండే పూర్తి భాధ్యతలు ప్రత్యేక అధికారులకు ఉంటాయి. సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలంటే చేయాల్సిన పనులపై అవగాహన కలిగి ఉండాలి.

★ జాయింట్ చెక్‌పవర్....

ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శికి జాయింట్ చెక్‌పవర్ కల్పించనున్నట్లు అధికారులు వెల్లడించారు. గత సర్పంచ్‌ల పదవీ కాలంలో ఉపయోగించిన క్యాష్‌బుక్, చెక్‌బుక్, ఎంబీ రికార్డులను పంచాయతీ కార్యదర్శులు స్వాదీనం చేసుకొని భద్రపర్చాల్సి ఉంది. ఇక నుంచి నుంచి ప్రత్యేక అధికారి, పంచాయతీ కార్యదర్శులకు చెక్ పవర్ కొనసాగనుంది.

# ఆదిబట్ల మున్సిపాలిటీలో ఆవిశ్వాసం ఉత్కంఠ భరితం



ఆదిబట్ల, మేజర్ న్యూస్, (ఫిబ్రవరి 09) :రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం నియోజ కవర్గం పరిధిలోని ఆదిభట్ల మున్సిపాలిటీలో అవిశ్వాసం క్షణం క్షణం ఉత్కంఠ భరితంగా మారింది. భారీ పోలీసు బందోబస్తు మధ్య అవిశ్వాసం ముగిసింది. డీసీపీ సునీత రెడ్డి సారథ్యంలో అడిషనల్ డీసీపీ సత్యనారాయణ, సిఐలు, ఎస్ఐలు, కానిస్టేబుల్ కలుపుకుని 200 మంది పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆదిభట్ల పరిసరాలను తన ఆధ్వర్యంలో తీసుకున్నారు. ఆందోళనకు పూనుకున్న కార్యకర్తలను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. చివరకు అవిశ్వాసం నెగడంతో కౌన్సిలర్లను అక్కడి నుంచి సురక్షిత ప్రాంతాలకు తరలించారు. దాంతో ఆదిభట్ల మున్సిపల్ చైర్ పర్సన్ ఆర్థిక గౌడ్, వైస్ చైర్పర్సన్ కోరె కలమ్మపై పెట్టిన అవిశ్వాసం నెగ్గింది. దాంతో అటు అవిశ్వాస శిబిరంలోని కౌన్సిలర్లు, ఇటు అధికారులు, పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. పోలీసు లీస్తులోని సమస్యాత్మక కేంద్రాల్లో ఆదిభట్ల ఒకటి. 2020లో జరిగిన ఎన్నికల్లో భారీ స్థాయిలో ఘర్షణలు చోటుచేసుకున్నాయి. కాంగ్రెస్ పార్టీలో విజయం సాధించిన కొత్త ఆర్థిక గౌడ్ చైర్మన్ ఎన్నిక సందర్భంగా బీఆర్ఎస్ పార్టీలో చేరి చైర్మన్ స్థానాన్ని అధిరోహించారు. దాంతో ఆ సందర్భంగా అంది వచ్చిన చైర్మన్ స్థానాన్ని కోల్పోయిన మంత్రి నిరంజన్ రెడ్డి ఆగ్రహానికి గురయ్యారు. తన అనుచరులతో గ్రామాన్ని అతలాకుతలం చేశారు. నినాదాలతో అధికార పార్టీపై కాలు దువారు. నాడు సైతం భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి శాంతి పద్ధతులను పోలీసులు అదుపులోకి తీసుకువచ్చారు. మళ్లీ ఆ ఘటన పునరావృా ఎతం కాకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాట్లు చేశారు. నాలుగు సంవత్సరాల తర్వాత సదరు చైర్ పర్సన్ పై పెట్టిన అవిశ్వాసం నెక్కించుకునేందుకు మంత్రి నిరంజన్ రెడ్డి విశ్వ ప్రయత్నాలు చేశారు. ఆయనను కాంగ్రెస్ పార్టీ సస్పెండ్ చేసినప్పటికీ బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ కౌన్సిలర్లను కూడా తలవైపు తిప్పుకొని అవిశ్వాసాన్ని నెగ్గించుకున్నారు. ఈ ఘటన నేపథ్యంలో ఏ క్షణాన ఏమి జరుగుతుందో తెలియని పరిస్థితి ఆదిభట్లలో నెలకొంది. అందుకని పోలీసులు ముందస్తుగా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. హెడ్ క్వార్టర్ నుంచి 100 మంది పోలీసు సిబ్బందిని రప్పించగా, మహేశ్వరం డీసీపీ పరిధిలోని పలు పోలీస్ స్టేషన్ల నుంచి మరో 100 మంది పోలీసులను రప్పించారు. ఈ బందోబస్తులో డీసీపీ సునీత రెడ్డి తో పాటు అడిషనల్ డీసీపీ సత్యనారాయణ, ఇబ్రహీంపట్నం మహేశ్వరం ఏసీపీలు, ఆరుగురు సిఐలు, 20 మంది ఎస్ఐలతో పాటు సుమారు 209 వందల మంది వరకు పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆదిభట్లకు వచ్చిపోయే రహదారులను తమ ఆదీనంలోకి తీసుకున్నారు. ప్రతి వాహనాన్ని తనిఖీ చేసి పంపించారు.

కౌన్సిలర్లకు వ్యతిరేకంగా ఆందోళన నిర్వహించనున్న కాంగ్రెస్ పార్టీ నాయకులను అడ్డుకున్నారు. కౌన్సిలర్ వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శేఖర్ గౌడ్, చైర్పర్సన్ ఆర్థిక, ఆమె భర్త ప్రవీణ్ గౌడ్ తో పాటు ఆ పార్టీ శ్రేణులు భారీ స్థాయిలో తరలివచ్చారు. ఈ పరిస్థితిని గమనించిన కౌన్సిలర్లు ఉదయం 10:30 గంటలకు సమావేశాన్ని ఏర్పాటు చేసినప్పటికీ ఉదయం ఏడు గంటల వరకే కౌన్సిల్ సభ్యులందరూ సమావేశ మందిరంలోకి చేరుకొని అందరికీ షాక్ ఇచ్చారు. మధ్యాహ్నం 12 గంటలకు వైస్ చైర్మన్ పై పెట్టిన అవిశ్వాసం నెగ్గిన తర్వాతనే కౌన్సిలర్లు సమావేశం ప్రాంగణం దాటి బయటకు వచ్చారు. అవిశ్వాస తీర్మానం ముగిసిన అనంతరం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా కౌన్సిలర్లు అందరిని వారి సురక్షిత ప్రాంతాలకుపోలీసులు తరలించారు.

### జల్ పల్లి మున్సిపాలిటీ బడ్జెట్

# రూ.34 కోట్ల 80 లక్షల 77వేలు

### ముఖ్యఅతిథిగా హాజరైన అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి10):జల్ పల్లి మున్సిపాలిటీ వార్షిక బడ్జెట్ అంచన ఆదాయ వ్యయాల తుది నివేదికపై అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ సమక్షంలో సమగ్రంగా చర్చించారు. వార్షిక బడ్జెట్ సాధారణ సమావేశం శనివారం మున్సిపల్ చైర్మన్ అబ్దుల్లా బిన్ అహ్మద్ సాది అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా 2024-25 ఆర్థిక సంవత్సరానికి మున్సిపాలిటీకి వచ్చే ఆదాయం,వ్యయాలకు సంబంధించిన నివేదికను సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ఎన్ వసంత సమర్పించారు. ఈ నివేదికపై అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్ పాలకమండలితో సమగ్రంగా చర్చించారు. అలాగే వార్డుల వారీగా వచ్చే ఏడాది పాటు చేపట్టనున్న అభివృద్ధి పనులపై కూడా పాలకమండలితో చర్చించి నివేదికను తయారు చేశారు. 2024-25 వార్షిక బడ్జెట్ కు సంబంధించి మొత్తం రూపాయలు 34 కోట్ల80 లక్షల 77 వేల అంచనాలు రూపొందించారు. గతేడాది రూపాయలు 28 కోట్ల 49 లక్షల 50 వేల బడ్జెట్ ఆమోదం పలకగా... ఈ ఏడాది దాదాపు రూపాయలు ఆరు కోట్ల మేర పెరిగిందని అంచనా వేశారు. బడ్జెట్ సమావేశం సందర్భంగా కౌన్సిలర్లు తమ వార్డులలో నెలకొన్న సమస్యలను గుర్తించి బడ్జెట్ కేటాయింపులు చేయాలని అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. అలాగే శ్రీరామ కాలనీలో గత సంవత్సరం నుండి నెలకొన్న డ్రైనేజీ సమస్యను 19 వ వార్డు కౌన్సిలర్ పల్లపు శంకర్ కలెక్టర్ కు వివరించారు. శ్రీరామ కాలనీలో అనేక సమస్యలు ఉన్నాయని కాలనీకి ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని కోరారు. సమస్య తెలుసుకున్న అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ శ్రీరామ కాలనీలో ఉన్న సమస్యలు పై చర్చించి ప్రత్యేక శ్రద్ధ వహించి,డ్రైనేజీ సమస్య పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోని కాలనీకి ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని మున్సిపల్ కమిషనర్ కు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ మాట్లాడుతూ. మున్సిపాలిటీ పరిధిలో రోడ్లు,డ్రైనేజీ తదితర మౌలిక సదుపాయాల కల్పన విషయంలో విస్తృత స్థాయి సమీక్ష చేయడం జరిగిందన్నారు. మున్సిపాలిటీలో ముఖ్యంగా ఇంటి పన్నులు,కమర్షియల్ పన్నులు వసూలు చేయడంలో స్థానిక కౌన్సిలర్లు సహకారం అందించేలా సిద్ధంగా ఉండే విధంగా కృషి చేయాలన్నారు. పన్నులు వసూలు కావడంతోనే పారిశుద్ధ్యం నుంచి స్థానిక సమస్యలు పరిష్కారం కావడానికి అవకాశం ఉంటుందన్నారు. రంజాన్ మాసంలో ముస్లింలకు మసీదుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు బడ్జెట్ కేటాయింపులో భాగం ఉంటుందని అన్నారు. వచ్చే నెలలో జరగనున్న పహాడి షరీఫ్ దర్గా షర్ఫుద్దీన్ బాబా ఉర్సు ఉత్సవాలకు అసౌకర్యాలు కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కమిషనర్ వసంత, వైస్ చైర్మన్ ఫర్హాన నాజ్, కౌన్సిలర్లు బుడమల యాదగిరి,కే లక్ష్మీనారాయణ, పల్లపు శంకర్, శంషుద్దీన్, జాఫర్ భాయ్ తదితరులు పాల్గొన్నారు.

# రాత్రి వేళలో ఇసుక అమ్మేస్తున్నారు



కేశంపేట్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 10): మండల పరిధిలోని కొన్ని గ్రామాలలో రాత్రి వేళలో ఇసుక తోవ్వేసి ట్రాక్టర్ల లో తీసుకువెళ్లి చుట్టుపక్కన గ్రామాలలో అమ్మేస్తున్నారు. కేశంపేట వాగు మరియు మహాలింగం వాగు నుండి కాకునూరు, 9 రేకుల, లింగం దాన ,నిడద వెల్లి, చెవులపల్లి, తదితర గ్రామాల లో రాతవ్రేళల లో ఇసుక వాగుల నుండి తోవ్వేసి ట్రాక్టర్ నింపి గుట్టు చప్పుడు కాకుండా అమ్మేస్తున్నారు. శుక్రవారం రాత్ర కేశంపేట పోలీసులు పెట్రోలింగ్ నిమిత్తం కాగునూరుకు వెళుతుండగా ఇసుక నింపిన ట్రాక్టర్ వెళుతున్నది. పెట్రోలింగ్ పోలీసులను గమనించిన ట్రాక్టర్ డ్రైవర్ ట్రాక్టర్ ని కాకునూరు శివారులో వదిలేసి పరారయ్యాడు. అది గమనించిన పెట్రోలింగ్ పోలీసులు ట్రాక్టర్ ని పరిశీలించి ఇసుకతో ఉన్న ట్రాక్టర్ నీ కేశంపేట పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చారు ట్రాక్టర్ నెంబర్ ప్లేట్ ఆధారంగా యజమాని గుర్తించి దర్యాప్తు చేసి డ్రాక్టర్ యజమానిపై చర్యలు తీసుకుంటామని పోలీసు లు తెలిపారు.

# పీఎం విశ్వకర్మ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## కీసర ప్రత్యేక అధికారి ఎంపీవో నంద కిషోర్




కీసర,మేజర్ న్యూస్(ఫిబ్రవరి,10): సంప్రదాయ చేతి వృత్తులు, హస్త కళాకారులను బలోపేతం చేయడంతో పాటు ఆర్థికంగా చేయూత అందించడానికి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం విశ్వకర్మ యోజన పథకాన్ని కీసర గ్రామంలో అర్హులైన ప్రజలందరూ సద్విని యోగం చేసుకోవాలని కీసర గ్రామ ప్రత్యేక అధికారి ఎంపీవో నంద కిషోర్ కోరారు. శనివారం కీసర గ్రామ పంచాయతీ కల్యాణ మండపంలో జరిగిన గ్రామ సభ సమావేశంలో పథకం అమలుకు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... పథకం పట్ల గ్రామ పరిధిలో చేతి, కుల వృత్తులపై ఆధారపడి జీవనం సాగిస్తున్న వారిలో సామర్థ్యం మెరుగుపరిచి ఉత్పాదకత నాణ్యత, ఉత్పత్తులను పెంచడం ఈ పథకం ఉద్దేశమన్నారు. పథకంలో చేరడం వల్ల విశ్వకర్మ సర్టిఫికెట్, ఐడీ కార్డుతో పాటు నైపుణ్యాభివృద్ధి పెంపొందించు కొనుటకు కావలసిన శిక్షణ, టూల్ కిట్స్, రుణ సదుపాయం, డిజిటల్ లావాదేవీలకు ప్రోత్సాహకం, మార్కెటింగ్ చేసుకొనుటకు ప్రభుత్వ మద్దతు లభిస్తుందని అన్నారు. కమ్మరి, కుమ్మరి, వడ్రంగి, కంసాలి, చాకలి, మంగలి, ఉప్పరి, ఎరుకల, దర్జీ, చీపుర్లు, బుట్టల తయారీ, చెప్పులు కుట్టేవారు, పనిము ట్లు, తాళాల తయారీ, శిల్పి, బొమ్మల తయారీ, చేపల వల, దండలు చేసేవారు, తాపీ పని లాంటి 18 కులవృత్తులు వంశ పారంపర్యంగా కొనసాగిస్తున్న వారందరినీ విశ్వకర్మలుగా పిలుస్తారని, వీరందరూ సూక్ష్మ, చిన్న, మధ్యతరహా వ్యాపారాల ద్వారా కుల వృత్తులు చేసుకొని ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు కేంద్ర ప్రభుత్వం ఆర్థిక చేయూత అందించనుందన్నారు. 18 సంవత్సరాలు పైబడిన కుటుంబంలో ఒకరికి మాత్రమే అర్హులని, ఎలాంటి విద్యార్హత లేకున్నా పేరు నమోదు చేసుకోవచ్చ న్నారు. కాగా గతంలో పీఎంఈజీపీ, స్వనిధి, ముద్ర వంటి పథకాల ద్వారా లబ్ది పొంది ఉండరాదని, కుటుంబంలో ఎవరూ ప్రభుత్వ ఉద్యోగులు ఉండరాదని ప్రత్యేక అధికారి నంద కిషోర్ స్పష్టం చేశారు. విశ్వకర్మగా పేరు నమోదు కొరకు సమీపంలోని కామన్ సర్వీస్ సెంటర్ ద్వారా ఆన్ లైన్ లో రేషన్ కార్డు, ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ బుక్, మొబైల్ నెంబరుతో రిజిస్టర్ చేసుకోవాలని, అట్టి దరఖాస్తులను గ్రామ పంచాయతీ స్క్రీనింగ్ చేసి జిల్లా స్థాయి అమలు కమిటీ పంపుతుందని, ఆ కమిటీ పరిశీలించి లబ్ధిదారుల నమోదుకు ఎంఎస్ఎంఈ మంత్రిత్వ శాఖకు పంపుతుందని, రాష్ట్ర స్థాయి కమిటీ సంతృప్తి చెందిన తరువాత రిజిస్ట్రేషన్ కు అనుమతి ఇచ్చి ప్రధాన మంత్రి విశ్వకర్మ సర్టిఫికెట్, ఐడీ కార్డు జారీచేస్తుందని తెలిపారు. తదుపరి బ్యాంకుకు పంపడం జరుగుతుందని ప్రత్యేక అధికారి తెలిపారు. ఎంపికైన వారికి రెండు రకాలుగా శిక్షణ ఇస్తామని అన్నారు. ప్రాథమిక నైపుణ్యం ద్వారా 5 నుండి 7 రోజులు, అధునాతన నైపుణ్యానికి 15 రోజులు శిక్షణ అందిస్తూ.. శిక్షణా కాలంలో ప్రతి రోజూ 500 రూపాయల భృతి ఇవ్వడంతో పాటు శిక్షణ అనంతరం15 వేల రూపాయల విలువైన టూల్ కిట్లు, ధ్రువీకరణ పత్రం అందజేస్తామని తెలిపారు. మూడు విడతలుగా లక్ష, రెండు, మూడు లక్షల వరకు రుణం అందజేస్తామన్నారు.

**మొదటి విడతలో ఒక లక్ష రుణం:..**

మొదటి విడతలో 5 శాతం వడ్డీతో లక్ష రూపాయల రుణం అందజేస్తామని,18 నెలల్లో చెల్లించాల్సి ఉంటుందని,

**రెండో విడతలో రెండు లక్షలు:..**

రెండో విడతలో రూ.2 లక్షలను అందజేస్తామని 36 నెలల వ్యవధిలో చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. దశల వారీగా గ్రామీణ ప్రాంతాలలో అర్హులైన అందరికీ లబ్ధిచేకూర్చడం జరుగుతుందని, ఈ విషయంపై స్వయం సహాయక బృందాలు, ఇతరులు గ్రామ స్థాయిలోని వివిధ అనుబంధ గ్రామాలలో,కలనీలలో పంచాయతీ సిబ్బంది విస్తృత అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలను సభకు తీసుకు రావడం లో అధికారులు విఫలం అయినారనే చెప్పుకోవాలి, ఇంత మంచి పథకానికి ఎక్కువ మొత్తంలో పేద కుటుంబాల ప్రజలు వచ్చిఉంటే బాగుంటుందని, అందుకు మరింత కృషి చేయాల్సి ఉందని హాజరైన స్థానికులు అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బెస్త వెంకటేష్,కీసర మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ ఆర్.ప్రభాకర్ రెడ్డి,కీసర మండల వైస్ ఎంపీపీ జె.సత్తి రెడ్డి, ఎంపీటీసీ నారాయణ శర్మ,గ్రామ ఆశ మహిళ సేవకులు, స్వయం సహాయక మహిళ సభ్యులు,మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# జెడ్పీ చైర్‌పర్సన్ సునితా మహేందర్ రెడ్డిని కలిసిన యాలాల కాంగ్రెస్ నాయకులు



యాలాల్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 10): శనివారం వికారాబాద్ జెడ్పీ చేర్మెన్ సునీత మహేందర్ రెడ్డిని హైదరాబాద్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన యాలాల కాంగ్రెస్ నాయకులు త్వరలో కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు ఉన్నందున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన మాజీ మంత్రి ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి,జడ్పీ చేర్మెన్ సునీత రెడ్డి,కుమారుడు రితిష్ రెడ్డిలు అధికారికంగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్ష లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో ఆప్షన్ సంఘం అధ్యక్షులు అక్బర్ బాబా, తిమ్మాయిపల్లి మాజీ ఎంపీటీసీ రాజు,యాలాల్ గ్రామ కమిటీ అధ్యక్షులు రాపోలు నాగయ్య,గ్రామ ఉప అధ్యక్షులు గంతల్మొయిజ్, అహ్మద్,చిన్న మేస్త్రి, గ్రామ అధ్యక్షుడు మారుతి గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మంగళి అశోక్,ఉప అధ్యక్షులు శేఖర్,సీనియర్ నాయకులు మైనుద్దీన్ హన్మంతు సంకరం లాలు,గడ్డం శ్రీనివాస్‌మ్యాదరీ నవీన్,కరాటే చిన్నా,అజీజ్ తదితరులు కలిశారు.

# 13న మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జాబ్ మేళా

- నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలి
- జిల్లా ఉపాది కల్పనా శాఖ అధికారిణి ఎం.వై.నిర్మల



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి, 10): మేడ్చల్ జిల్లాలోని నిరుద్యోగ యువతి యువకులకు, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా ఉపాధి కల్పన శాఖ కార్యాలయంలో ఈ నెల 13న, ఉదయం 11గంటల నుంచి 2 గంటల వరకు జాబ్ మేళా నిర్వహిస్తునట్లు జిల్లా ఉపాధి కల్పన ఆధికారిణి ఎం.వై.నిర్మల తెలిపారు.జాబ్ మేళాలో పాల్గొంటున కంపెనీ వివరాలు, పోస్టులకు సంబంధించి 7386809422 సంప్రదించవచ్చని తెలిపారు. అభ్యర్థులు ఇంటర్, డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలని, వేతనం నెలకు రూ.12,000 చెల్లిస్తారాన్నారు. అర్హత, ఆసక్తి గల యువతి యువకులు www.nic.gov.in portalలో రిజిస్టర్ చేసుకొని ఇంటర్వ్యూకు హాజరు కావాలని ఆమె సూచించారు.

# రాత్రి వేళ భూమి పరిశీలనకు వెళ్లిన అధికారులు



**మొదటిపేజీ తరువాయి...**

దీంతో తండాలో శుక్రవారం రాత్రి ఉద్రిక్తత వాతావరణం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే వాజిద్ అనే వ్యక్తి సర్వే నం 51లో 6 ఎకరాలు సర్వే నం 62 లో 4 ఎకరాలు పట్టా ఉందని భూమి పొజిషన్ ఇవ్వాలని కోర్టులో కేసు వేశాడు. ఆ కేసు శనివారం హియరింగ్ ఉండటంతో వికారాబాద్ ఆర్డీవో విజయ కుమారి, తహసీల్దార్ ఆనంద్ రావులు శుక్రవారం సాయంత్రం భూమి పరిశీలనకు వెళ్లారు. దీంతో అట్టి భూముల్లో పొజిషన్ లో ఉన్న గిరిజనులు ఎందుకు వచ్చారు మా భూములతో మికేమి పని అంటూ అధికారులతో ఆందోళనకు దిగారు. తమకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా తమ భూములను ఎలా పరిశీలిస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాండవాసులు దాదాపు 20 కుటుంబాలు భూమిని సాగు చేసుకొని జీవిస్తున్నామని తెలిపారు. తాత, ముత్తాతల నుండి కాస్తులో ఉంటున్నామని , ఒక నెల రోజుల నుండి ఈ భూమి వేరొకరిది అంటూ తిరుగుతున్నారని తండా వాసులు ఆరోపిస్తున్నారు.

★లావనీ పట్టా లేక సీలింగ్ పట్టా పరిశీలించడానికి వెళ్ళాం ః పరిగి తహసీల్దార్ ఆనంద్ రావు

ఇట్టి విషయంపై పరిగి మండల తహసీల్దార్ ఆనంద రావు వివరణ ఇస్తూ వాజిద్ అనే వ్యక్తి కోర్టులో కేసు వేశాడని కోర్టు కేసు హియరింగ్ ఉండటంతో ఆర్డీవో తో కలిసి భూమి పరిశీలించడానికి వెళ్లినట్లు వివరించారు.

## కొత్తగాడి హాస్టల్‌లో వందలాది మంది

# విద్యార్థినిలకు అస్వస్థత!

**మొదటిపేజీ తరువాయి...**

కాగా ఆ వ్యాధి సోకిన వారి సంఖ్యలో రోజు రోజుకు రెట్టింపు కావడంతో అసలు నిజాలు బయటకు వచ్చాయి. ఒకే సారి వందలాది మందికి వ్యాధి సోకడంతో విద్యార్థుల తల్లిదండ్రులు అనేక అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. హాస్టల్లో యాజమాన్యం పారిశుద్ధ్యంపై దృష్టి సారించక పోవడంతోనే ఇలాంటి అనారోగ్యాలకు దారి తీస్తుందని తెలుపుతున్నారు. అంతేకాకుండా విద్యార్థులు త్రాగే నీటిలో, ఆహారంలో కూడా లోపం ఉందని తెలుపుతున్నారు. విద్యార్థునిలకు పరీక్షల సమయంలో రోగాల బారిన పడితే వారి చదువులకు ఆటంకం కలుగుతుందని దీనికి కారణం పాఠశాల యాజమాన్యమే అని మండిపడుతున్నారు. కాగా రెసిడెన్షియల్ పాఠశాలలకు ప్రభుత్వం ఎన్నో నిధులు కేటాయిస్తున్నప్పటికి అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో విద్యార్థులు అనారోగ్యాలకు గురవుతున్నారని అధికారులపై ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి.

**అస్తవ్యస్థంగా శౌచాలయాలు**

హాస్టల్‌లో పారిశుద్ధ్యం అస్తవ్యస్థంగా ఉంటుందని అందులో శౌచాలయాలయాలకు వెళ్లాలంటే ముక్కుపట్టుకొని వెళ్లాల్సిందేనని విద్యార్థుల తల్లిదండ్రులు హాస్ట్ సిబ్బందిపై మండిపడుతున్నారు. తమ పిల్లలపై ఎన్నో ఆశలు పెట్టుకొని హాస్టల్‌కి పంపిస్తే అక్కడే పిల్లలకు సరైన సౌక ర్యాలు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటారని తెలుపుతున్నారు. ఒకే సారి వందలాది విద్యార్థినిలకు వ్యాధి సోకడంలో పారిశుద్ధ్యమే ప్రధాన కారణమని తెలుపుతున్నారు.

# మహిళా అవార్డుల ప్రధానానికి నామినేషన్లు ఆహ్వానం

## జిల్లా మహిళా శిశు అభివృద్ధి శాఖ అధికారి : ఎం.కృష్ణా రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి,10): మార్చి 8న, అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సాంఘిక, ఆర్థిక సాధికారత రంగాలలో ఆసాధారణమైన, విశిష్ట సేవలను అందించిన మహిళా సాధకులను రాష్ట్ర అవార్డులతో సత్కరించనుందని జిల్లా మహిళా శిశు అభివృద్ధి శాఖ అధికారి ఎం. కృష్ణా రెడ్డి వెల్లడించారు. ఈ అవార్డుల ప్రధానం కోసం అర్హులైన మహిళలు తమ నామినేషన్లు, దరఖాస్తులను tgsrcw@gmail.com మెయిల్ ద్వారా సమర్పించుకోవాలని సూచించారు. అలాగే, దాని హార్డ్ కాపీని ( హౌజ్ నెంబరు: 8-3-222, వెంగళరావు నగర్, మధురా నగర్, మెట్రో స్టేషన్ పక్కన, అమీర్ పేట్, హైదరాబాద్- 500038కు) పంపించుకోవాలన్నారు. ఈ నామినేషన్లూ, దరఖాస్తులను ఈ నెల 20 వరకు సమ్పరించుకోవచ్చున్నారు.దీనిని మేడ్చల్ జిల్లాలోని అర్హులైన మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఎం. క్రిష్ణా రెడ్డి సూచించారు.

# పోచారం సిఐ రాజు వర్మను సన్మానించిన కౌన్సిలర్ బెజ్జంకి హరిప్రసాద్ రావు



సిఐ రాజు వర్మను సన్మానించిన కౌన్సిలర్ బి.హరిప్రసాద్ రావు.

ఘట్ కేసర్ రూరల్, మేజర్ న్యూస్( ఫిబ్రవరి 10) : పోచారం ఐటీ కారిడార్ పోలీస్ స్టేషన్ సిఐ రాజు వర్మ, ఎస్ఐ నాగార్జున రెడ్డిలను పోచారం మున్సిపాలి టీ 12వ వార్డు కౌన్సిలర్, సంస్కృతి టౌన్ షిప్ అసోసియేషన్ అధ్యక్షుడు బెజ్జంకి హరిప్రసాద్ రావు శనివారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

# ఈవీఎంల గిడ్డంగిని సందర్శించిన జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి

**మొదటిపేజీ తరువాయి...** గత ఆరు రోజులుగా ఈవీఎంల మొదటి పరిశీలనలో భాగంగా ఇప్పటికీ బీయులు 45 శాతం, వివి ప్యాట్స్ 50 శాతం, సియు లు 60 శాతం ఎఫ్ ఎల్ సి పూర్తి అయ్యిందన్నారు. మిగతావి నిర్దేశించిన సమయంలోపు పూర్తి చేసేందుకు ఈసీఐఎల్ కు చెందిన సాంకేతిక నిపుణులు పని చేస్తున్నట్లు కలక్టర్ తెలిపారు. కలెక్టర్ తో పాటు ఆర్డీవో విజయ్ కుమారి, మండల తహసిల్దార్ లక్ష్మీనారాయణ, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



అధికారులను వివరాలు అడిగి తెలుసుకుంటున్న దృశ్యం.

# రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటాలి

▶▶ కాంగ్రెస్ పార్టీలోనే మహిళలకు సముచిత గౌరవం ▶▶ మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు సునీతారావు

▶▶ పార్లమెంట్ ఎన్నికల్లో మహిళల శక్తి చూపించాలి ▶▶ చేవెళ్ల ఇంచార్జీ పామెన భీంభరత్



చేవెళ్ల, మేజర్‌న్యూస్( ఫిబ్రవరి 10) ః రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటాలని మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు సునీతారావు అన్నారు. శనివారం చేవెళ్లలో మహిళా కాంగ్రెస్ పార్లమెంట్ నియోజకవర్గస్థాయి సమీక్షా సమావేశం జరిగింది. ఈసమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ.... అసెంబ్లీ ఎన్నికల్లో మాధిరిగానే పార్లమెంట్ఎన్నికల్లో కూడా మెజార్టీ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీలోనే మహిళలకు సముచిత గౌరవం దక్కుతుందన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన వెంటనే మహాలక్ష్మి పథకం అమలులో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించినట్లు గుర్తుచేశారు. త్వరలో రూ.500లకే గ్యాస్ సిలిండర్ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత మహిళా కాంగ్రెస్ కార్యకర్తలపై ఉందని గుర్తు చేశారు. కేంద్రంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందడానికి అవకాశం ఉందన్నారు. మహిళలు రాజకీయాల్లో రాణించాలని సూచించారు. అంది వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ ముందుకెళ్లాలన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జీ పామెన భీంభరత్ మాట్లాడుతూ.. మహిళల అభివృద్దే దేశ, రాష్ట్ర అభివృద్ధికి మూలమన్నారు. ఉచిత బస్సు ప్రయాణం, రూ.500 గ్యాస్ సిలిండర్ వంటి ఎన్నో పథకాలను కేవలం మహిళలకు కేటాయించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపుకు మహిళల మద్దతు ఎంతో అవసమని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీలను తరిమికొట్టినట్లుగా పార్లమెంట్ ఎన్నికల్లో మహిళల శక్తి చూపించాలని పిలుపునిచ్చారు. ఈసమావేశంలో రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు జయమ్మ, శోభారాణి, ఉపాధ్యక్షురాలు పామెన జ్యోతి, రాష్ట్ర కోఆర్డినేటర్ నీలం పద్మ, బి బ్లాక్ అధ్యక్షురాలు రమ్యశ్రీరెడ్డి, చేవెళ్ల నియోజకవర్గంలోని చేవెళ్ల మండల అధ్యక్షురాలు దేవర సమతా, నవాబుపేట్ మండల అధ్యక్షురాలు ప్రభావతి, శంకర్‌పల్లి మండల అధ్యక్షురాలు నాగమణి, మున్సిపల్ అధ్యక్షురాలు అమృత, షాబాద్ మండల అధ్యక్షురాలు అశ్వినికిరణ్, మొయినాబాద్ మండల అధ్యక్షురాలు ప్రత్యుష, చేవెళ్లమాజీ సర్పంచ్ బండారి శైలజాఆగిరెడ్డి, మండల మహిళా ప్రధాన కార్యదర్శి గోనె సరితప్రతాప్‌రెడ్డి, సభ్యులు కళావతి,మంజుల, దివ్య, పుష్పమ్మ, సున్నపు స్వరూప పాల్గొన్నారు.



## గృహజ్యోతి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మైలారం ప్రదీప్‌కుమార్**



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 10) : అర్హులైన ప్రతి ఒక్కరూ గృహజ్యోతి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మైలారం ప్రదీప్‌కుమార్ తెలిపారు. శనివారం నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని వట్టినాగులపల్లి వార్డు కార్యాలయం వద్ద ప్రజాపాలన పథకం ద్వారా గృహజ్యోతి కోసం విద్యుత్ విభాగం ఆధ్వర్యంలో కౌంటర్ పెట్టి స్వయంగా దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ప్రదీప్‌కుమార్ మాట్లాడుతూ.. ప్రజలు అందరూ ఈ పథకంను ఉపయోగించుకోవాలని కోరారు. ప్రజల కోసం ఆలోచన చేసి ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని అమలు పరిచేందుకు చొరవ తీసుకుందన్నారు. గత పాలకుల పాలనలో అభివృద్ధి, సంక్షేమంలో వెనుకబడినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో కే.శేఖర్, బీ.రాము, అభిలాష్, అరుణ్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మోడీ ప్రధానిగా హ్యాట్రిక్ విజయం సాధించటం ఖాయం

**బీజేపీ మండల ఉపాధ్యక్షుడు సిద్దన్నగారి వెంకట్ రెడ్డి**



మంచాల, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 10) : భారతదేశం ప్రపంచాన్నే శాసించేశక్తిగా తీర్చిదిద్దిన ఘనత ప్రధాని నరేంద్రమోడీకి దక్కుతుందని బీజేపీ మండల ఉపాధ్యక్షుడు, నోముల గ్రామ మాజీ వార్డు సభ్యులు సిద్దన్నగారి వెంకట్ రెడ్డి అభిప్రాయపడ్డారు. శనివారం ఆయన మేజర్ న్యూస్‌తో మాట్లాడుతూ గతంలో దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ అమెరికా, రష్యా లాంటి అగ్ర దేశాల ముందు చేతులు జోడించి నిల్చుంటే నేటి ప్రధాని మోడీ ఆ దేశాల నుండి వారే స్వయంగా స్నేహం కోరే స్థాయికి తీసుకువచ్చారని అన్నారు. రాబోయే పార్లమెంటు ఎన్నికలలో ఎన్డీఏ కూటమి 400 స్థానాలు సాధించటం ఖాయమని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి 60 స్థానాలు దక్కితే విజయం సాధించినట్టేనని అన్నారు. గత 500 సంవత్సరాలుగా పరిష్కారం కాని అయోధ్య సమస్యను ఎటువంటి అలజడి లేకుండా పరిష్కరించిన ఘనత మోడీకే దక్కుతుందని అన్నారు. దేశాన్ని ప్రపంచంలో అగ్రగామిగా నిలపటం కోసం 24 గంటలలో 18 గంటలపాటు కృషి చేస్తున్న మహోన్నత వ్యక్తి మోడీ అన్నారు. ఉత్తరాది రాష్ట్రాలతో పాటు దక్షిణాది రాష్ట్రాలలో బీజేపీ పాగా వేయడం ఖాయమన్నారు. తెలంగాణలో 10 స్థానాలను బిజేపీ కైవసం చేసుకుంటుందన్న జోస్యం చెప్పారు. తెలంగాణలో త్వరలో కమల వికాసం జరగనుందని అన్నారు. పేద ప్రజల కోసం నిస్వార్థంగా పనిచేస్తున్న మోడికి ప్రతి భారతీయుడు అండగా నిలవాలని సూచించారు.

# ఒక్కసారైనా ఒక్క రోజైనా కమ్యూనిస్టుగా జీవించు మిత్రమా

▶▶ చింతపట్లలో కందుకూరి యాదయ్య ఘనంగా వర్ధంతి వేడుకలు ▶▶ ఆయన మరణం సిపిఎం పార్టీకి తీరనిలోటు

▶▶ అమరవీరుల ఆశయాలు కొనసాగిస్తాం ▶▶ సిపిఎం మండల కమిటీ సభ్యులు పిరా టి వెంకటయ్య. ఆలంపల్లి జంగయ్య



యాచారం మేజర్ న్యూస్ ( ఫిబ్రవరి 10): సిపిఎం పార్టీలో నమ్మిన సిద్ధాంతం కోసం. ప్రజా ఉద్యమాలలో నిరంతరం ప్రజల కోసం సేవ చేస్తూ చనిపోయే వరకు ఒక్కసారైనా ఒక్క రోజైనా కమ్యూనిస్టుగా జీవిస్తే చాలు అని యాచారం సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు పి వెంకటయ్య. ఏ జంగయ్య వర్ధంతి సభలో మాట్లాడారు. శనివారం అనంతరం మండల పరిధిలో చింతపట్ల గ్రామంలో కామ్రేడ్ యాదయ్య 9 వ వర్ధంతి వేడుకలు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన సిపిఎం లో క్రియాశీలకమైన పాత్ర పోషించారు. డివైఎఫ్ఐ కార్యదర్శిగా పనిచేశారు. పార్టీ ప్రజా సంఘం చైతన్య యూత్ అధ్యక్షుడిగా కొనసాగారు. పార్టీ ఏ బాధ్యతలు ఇచ్చిన సిద్ధాంతపరంగా ప్రజా ఉద్యమాల్లో పాల్గొనేవాడు. చనిపోయిన ఆయన చేసిన ఉద్యమాలు ఇప్పటికీ గుర్తుండి పోయేలా ఉన్నాయి. గ్రామంలో జాతీయ ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ గా పనిచేశారు. కూలీలకు చేదోడు వాదోడుగా ఉండేవాడు. ఆయన మరణం సిపిఎం పార్టీకి తీరని లోటుని గుర్తు చేసుకున్నారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తామని పార్టీ కార్యకర్తలు అభిమానులు. నాయకులు శపథం చేశారు. ఆయన బాటలోనే సిపిఎం పార్టీ సిద్ధాంతాల కనుగుణంగా కుటుంబ సభ్యులు పనిచేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శి మెతుకుపల్లి రమేష్. సభ్యులు. అచ్చన్న నరసింహా. సిహెచ్ సత్యం. మచ్చ జంగయ్య. గిరి ప్రభాకర్. మస్కు గణేష్. కందుకూర్ కుమార్. అంబేద్కర్ యువజన సంఘం కార్యదర్శి జోగు సత్యం. కందుకూరు శివ. వంశీ. కోరింక రమేష్. కార్యకర్తలు. యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు చేయూత ఎంతో సంతోషాన్ని ఇస్తుంది



మణికొండ, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 10)ః విద్యార్థులకు చేయూత ఎంతో సంతోషాన్ని ఇస్తుందని అందె లక్ష్మణ్ రావు అన్నారు. మణికొండ మున్సిపల్‌లోని విఆర్‌ఫర్‌యు సహాయోగ్ చారిటబుల్ ట్రస్టు ఆద్వర్యంలో మున్సిపల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 200 మంది పదవ తరగతి చదువుకునే విద్యార్థులకు 11 రకాల పౌషకహారాల మిశ్రమ ధాన్యాలతో తయారు గావించిన అల్పాహారాన్ని ట్రస్టు సభ్యులైన అందె లక్ష్మణ్‌రావు, నరేష్ ఎస్‌పవర్ల ఆర్థిక సాయంతో విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్టు కన్వీనర్ నిర్మల్ చంద్ గోలేచ మాట్లాడుతూ విద్యార్థులకు సాయంత్రం పూట గత నాలుగు రోజుల నుండి అల్పాహారం ఇవ్వడం జరుగుతుందని అన్నారు. మార్చి 15 వరకు అపార్ట్‌మెంట్ సభ్యులు, కాలనీ నివాసులు, ప్రజా నాయకులు ఎవరైనా విద్యార్థులకు అల్పాహారాన్ని సమకూర్చవచ్చని లేదంటే ట్రస్టు ద్వారా అందించాడానికి ప్రయత్నిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు రచ్చా శ్రీనాధ్, నరొత్తం, స్కూల్ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు విద్యతోపాటు అని రంగాల్లో రాణించాలి - ఎంఈఓ వెంకటయ్య చేవేళ్ళ పాఠశాల విద్యార్థినులకు సన్మానం



మొయినాబాద్ మేజర్ న్యూస్ :విద్యతో పాటు విద్యార్థులు అని రంగాల్లో రాణించాలని అప్పుడే విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని మండల ఎంఈఓ వెంకటయ్య అన్నారు శనివారం మండల పరిధిలోని తోల్కట్ట రెవెన్యూ పరిధిలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల/కళాశాల చేవేళ్ళ లో స్పోర్ట్స్, గేమ్స్, అథ్లెటిక్స్, లో విద్యార్థినులు రాష్ట్ర స్థాయి , జాతీయ స్థాయిలో విజేతలైన వారికి మరియు ఇగ్నైట్ ఫేస్ట్ 2023 – 24 వార్షిక సంవత్సర పోటీలలో రీజియన్ లేవల్, స్టేట్ లెవల్ లో విజేతలైన మొత్తం 40 మంది విద్యార్థినులకు స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ప్రెసిడెంట్ శ్రీనివాస్ ,వైస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ విద్యార్థులను సన్మానం సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మొయినాబాద్ మండలం యం.ఈ.ఓ.శ్రీ వెంకటయ్య విచ్చేశారు .పాఠశాల ప్రిన్సిపాల్ రమాదేవి యం.ఈ.ఓ స్వాగతం పలికి జ్యోతి ప్రజ్వలన తో కార్యక్రమాన్ని ప్రారంభించారు ప్రెసిడెంట్ శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తు లో ఇలాగే ముందుకు సాగాలని విద్యార్థులు అందరు భవిష్యత్తు లో మంచి రంగాలలో స్థిరపడాలని తెలియజేసారు. స్కూల్ కమీటీ వైస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ సెక్రటరీ గిరిబాబు . కమీటీ మెంబర్స్ విద్యార్థులందరు ఇదే విధంగా అన్ని రంగాలలో ముందుకు సాగాలని తెలియజేసారు.యం.ఈ.ఓ వెంకటయ్య మాట్లాడుతూ, విద్యార్థులు విద్యుత్ తో పాటు అని రంగాల్లో రాలిచిన్నప్పుడే ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారని ఆయన అన్నారు చేవెళ్ల పాఠశాల విద్యార్థులు చదువులో స్పోర్ట్స్ గేమ్స్ అథ్లెటిక్స్ అన్ని రంగాలలో ముందుకు సాగుతున్నారని అభినందించారు. ఇకముందు కూడా ఇలాగే ముందుకు సాగాలని తెలియజేసారు. ప్రిన్సిపాల్ రమాదేవి మాట్లాడుతూ ఇదే విధంగా విద్యార్థులను అన్ని రంగాలలో ముందుకు తీసుకువెళ్ళడానికి మరింతగా కృషి చేస్తానని తెలియజేసారు.ముఖ్య అతిథిగా విచ్చేసిన యం.ఈ.ఓ కు ప్రిన్సిపాల్ రమాదేవి శాలువా తో సన్మానం చేసి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు.ఈ కార్యక్రమం లో సెక్రటరీ గిరిబాబు , ట్రేసరర్ లక్ష్మణ్ కమీటీ మెంబర్స్ శ్రీనివాస్ , మాధవ్ మరియు శ్రీమతి మాధవి తల్లిదండ్రులు, ఉపాధ్యాయ, అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ సభ్యులందరికి ప్రిన్సిపాల్ రమాదేవి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు.

# 16న దేశవ్యాప్త కార్మికుల సమ్మెను విజయవంతం చేద్దాం

- సిఐటియు తెలంగాణ గ్రామ పంచాయతి వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కే.శ్రీనివాస్



వాల్‌పోస్టర్‌ను విడుదల చేస్తున్న దృశ్యం.

యాలాల్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 10)ః యాలాల మండల కేంద్రంలో సిఐటియు తెలంగాణ గ్రామ పంచాయతి వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయంలో సమ్మె నోటీస్ ఇచ్చారు,అనంతరం గోడ పత్రిక పోస్టర్ విడుదల చేశారు,ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కే శ్రీనివాస్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు యు.బుగ్గప్పలు మాట్లాడుతూ...కేంద్రం ప్రభుత్వం బిజెపి కార్పొరేటు మతతత్వ విధానాలను అవలంబిస్తుందని ఫిబ్రవరి 16 దేశవ్యాప్త కార్మిక సమ్మెను విజయవంతం చేయాలని ఆల్ ట్రేడ్ యూనియన్స్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది అన్నారు,కేంద్ర బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు పూర్తయింది అయినా కార్మిక వర్గ రైతాంగ ప్రజల సమస్యలను పరిష్కరించలేదు భారత్ వెలిగిపోతుందని అచ్చా దిన్ ఆయేగా ఆత్మ నిర్భర్ భారత్ మేకిన్ ఇండియా వంటి కార్మిక వర్గానికి మోసపూరిత నినాదాలు ఇచ్చి కార్మిక వర్గానికి ఓర్పుగా పెట్టింది ఏమీ లేదా అని అన్నారు బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీనిచ్చారు నేడు భారతదేశవ్యాప్తంగా ఉద్యోగ కల్పన గోరంగా పడిపోయింది అన్నారు నిరుద్యోగము రోజు రోజుకు గరిష్ట సాయికి చేరిపోయిందని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు,ఈ పదేళ్ల కాలంలో కార్మిక వర్గానికి నిజ వేతనాలు 20% తగ్గిపోయినటువంటి పరిస్థితి ఏర్పడింది ప్రాణ త్యాగం చేసి పోరాడి సాధించుకున్నటువంటి 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొని వచ్చింది కనీస వేతనాలు నిర్ణయించే విధానానికి స్వస్తి పలికింది సమ్మె హక్కులను కలరా స్తూ ఈఎస్ఐ పిఎఫ్ వెల్ఫేర్ బోర్డులను నిర్వీర్యం చేస్తుంది 8 గంటలు పనిదినాల ను తిరిగి 12 గంటలు పని విధానం అమలు చేస్తూ కార్మిక వర్గానికి మరింత శ్రమ దోపిడి గురు చేసే విధంగా ఈ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందన్నారు సుప్రీం కోర్టు తీర్పు ప్రకారంగా కనీస వేతనము నెలకు 26 వేల రూపాయలు నిర్ణయిం చేందుకు బిజెపి ప్రభుత్వం అంగీకరించడం లేదు కోట్లాదిమంది కార్మికులకు వర్తించే ఈపిఎం పెన్షన్ నెలకు పదివేలకు పెంపును సిపిఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్స్ (ఓ పి ఎస్) ను పునరుద్ధరణ వ్యతిరేకిస్తున్నది అన్నారు, ప్రభుత్వ రంగ సంస్థలను పెట్టుబడిదారులకు కార్పొరేట్ శక్తులకు దార దత్తం చేస్తూ కార్మిక చట్టాలను యాజమాన్లకు అనుకూలంగా తిరగ తోడుతూ కార్మిక వర్గం పొట్టలు కొట్టేవిధంగా బిజెపి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందన్నారు,ఈ పదేళ్ల కాలంలో నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్నింటిస్తూ పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను విపరీతంగా పెంచి సామాన్య మానవులకు అందుబాటులో లేకుండా చేసిందని అన్నారు రామాలయం పేరుతోనే ప్రజల మధ్యన కార్మికుల మధ్యన మతవిద్వేషా లు రెచ్చగొడుతూ అక్షింతల పేరుతోనే ప్రజల మూడును మళ్లించి ప్రజా పోరాటా లు చేయకుండా మళ్లీ ఎన్నికలలో గెలవాలని బిజెపి నరేంద్ర మోడీ ప్రయత్నం చేస్తుందన్నారు ఈ విధానాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున దేశవ్యాప్త కార్మిక వర్గం రైతాంగం 2024 ఫిబ్రవరి 16వ తేదీ నాడు సార్వత్రిక సమ్మెను గ్రామీణ బందును జయప్రదం చేయాలని సూచించారు,ఈ కార్యక్రమంలో యాలాల్ గ్రామపంచాయతీ కార్మికుల నాయకులు హరీఫ్, షబ్బీర్,మొగులప్ప, శ్రీనివాస్, లక్ష్మి, అనంతమ్మ, సరస్వతి, శ్యామమ్మ,రాములు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్
# ప్రజలకు అరచేతిలో స్వర్గం చూపినట్టుగా ఉంది

- బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు బూమోళ్ల కృష్ణయ్య



వికారాబాద్,మేజర్ న్యూస్(ఫిబ్రవరి10)ః తెలంగాణ అసెంబ్లీలో శనివారం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు అరచేతిలో స్వర్గాన్ని చూపించినట్టుగా ఉందని, కాంగ్రెస్ ప్రభుత్వం పై ఎన్నో ఆశలు పెట్టుకున్న తెలంగాణ ప్రజలను, ఉద్యోగ - కార్మికులను, నిరుద్యోగులను ఎంతగానో నిరాశపరిచిందని, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, బి ఆర్ టి యు. జిల్లా అధ్యక్షులు,బూమోళ్ల కృష్ణయ్య విమర్శించారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలకు స్వర్గాన్ని భూమ్మీదికి తెస్తామన్నట్టుగా హామీలు ఇచ్చారని, ప్రధానంగా అమలకు సాధ్యం కానీ ఆరు గ్యారెంటీ ల పేరుతో, 420 హామీలను ఇచ్చి రాష్ట్రమంతా ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ ఊదరగొట్టారని, అధికారంలోకి రామనే నమ్మకంతో ఇష్టానుసారంగా దాదాపు 420 హామీలు ఇచ్చారని, ఇప్పుడు వాటిని అమలు చేయకుండా తప్పించుకోవడానికి, గత ప్రభుత్వం పై తప్పుడు ఆరోపణలు చేస్తూ అవినీతి జరిగిందని, తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. బడ్జెట్లో ఎస్సీ, ఎస్టీ ,బీసీ, మైనార్టీ,లను అవమానపరిచే విధంగా కేటాయింపులు ఉన్నాయని అన్నారు. ఈ బడ్జెట్లో 40 శాతంగా ఉన్న కార్మికులకు కార్మిక సంక్షేమ బోర్డు గాని, కనీస వేతనాల అమలు గాని, ఉద్యోగ వర్గాలకు రావాల్సిన బెనిఫిట్స్ ఇవ్వడం గానీ ప్రస్తావన చేయలేదని, సమాజంలో సగభాగం ఉన్న మహిళల పట్ల కూడా బడ్జెట్లో వివక్ష చూపారని పేర్కొన్నారు. అలాగే ఉద్యమకారులకు ఇండ్ల జాగల విషయంలో బడ్జెట్లో ప్రస్తావన లేదన్నారు. ఈ బడ్జెట్లో రైతులకు రుణమాఫీ, రైతు బీమా, గిట్టుబాటు ధరలు ప్రస్తావన లేదన్నారు.బడ్జెట్లో గత ప్రభుత్వం సాధించిన విజయాలను పొగుడుతూనే, గత ప్రభుత్వ పథకాలని గుడ్డిగా విమర్శిస్తున్నారు తప్పా మరేమీ లేదన్నారు. వృద్ధులకు, ఒంటరి మహిళలకు, మహిళలకు, వికలాంగులకు ,పెన్షన్ పెంచుతున్నట్లుగా ప్రస్తావన లేదన్నారు. కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులరైజ్ చేస్తున్నట్టుగా ప్రస్తావన చేయలేదని ఆయన విమర్శించారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వం10 సంవత్సరాలు సాధించిన విజయాలను ప్రజలు మరిచిపోరన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను చిత్తశుద్ధితో అమలు చేయాలని, వాటి అమలుకి డబ్బులు లేవనె నేపంతో కాంగ్రెస్ మంత్రులు, ముఖ్యమంత్రి, గతంలో ఉన్న ముఖ్యమంత్రి కేసీఆర్ ని, మంత్రులను గుడ్డిగా విమర్శిస్తున్నారని ఎద్దేవా చేశారు.శనివారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్, కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులపై ఆధారపడి సగం హామీలు ఉన్నాయని, కేంద్రం డబ్బులు ఇవ్వకుంటే హామీలు ఎలా సాధ్యమవుతాయి అని ఆయన ప్రశ్నించారు. హైదరాబాదులో ఉన్న ఐటీ డెవలప్మెంట్ విషయంలో, కొత్త పరిశ్రమల ఏర్పాటు విషయంలో స్పష్టత లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై ఎన్నో ఆశలు పెట్టుకున్న నిరుద్యోగులకు ఈ బడ్జెట్లో మొండి చేయి చూపిందని విమర్శించారు. మొత్తంగా ఈ బడ్జెట్ నేతి బీరకాయలో నెయ్యి లాగా ఉన్నదని విమర్శించారు ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలంగాణ ప్రజలు భవిష్యత్తులో తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై నిరసన

- 16న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె, గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలి
- రైతు సంఘం వికారాబాద్ జిల్లా నాయకుడు సురేశ్



కొడంగల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 10): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 16న కిసాన్‌మోర్చా, కార్మిక సంఘాల ఐక్య కార్యాచరణ ఆధ్వర్యంలో చేపట్టే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె, గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని రైతు సంఘం వికారాబాద్ జిల్లా నాయకుడు సురేశ్ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక ఐబీలో సార్వత్రిక సమ్మె, గ్రామీణ బంద్ పోస్టర్‌ను విడుదల చేసి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతంలో ఉపాధిహామీ పనులకు 100 రోజుల నుంచి 200 రోజుల వరకు పెంచుతూ దినసరి కూలీ రూ.800 అందించాలన్నారు. స్వామినాథన కమిటీ సిఫార్సులను వెంటనే అమలు చేస్తూ రైతులు పండించే ధాన్యానికి మద్దతు ధర ప్రకటించాలన్నారు. పంటలు నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.20వేలు నష్టపరిహారం అందించాలన్నారు. రైతులకు ఉచితంగా ఎరువుల పంపిణీతో అసంఘటిత కార్మికులకు దినసరి కూలీలకు కనీస వేతనం రూ.26వేలు, రూ.10వేలు పింఛన్ అందించే విధంగా చట్టం తీసుకురావాలన్నారు. అదే విధంగా ఇల్లు లేని వారందరికీ ఇంటి నిర్మాణానికి ఆర్థిక సహాయం అందించాలన్నారు. 2013 భూ సేకరణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేస్తూ కాంట్రాక్టు పద్ధతిలో కాకుండా ప్రభుత్వమే ఉద్యోగాలు కల్పించాలన్నారు. లేని పక్షంలో గ్రామ, మండల, జిల్లా స్థాయిలో కర్షక, కార్మిక ప్రజలతో రైతు సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ నెల 16న జరిగే సార్వత్రిక సమ్మె, గ్రామీణ బంద్‌లో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కిసాన్‌మోర్చా కార్మిక సంఘం నాయకులు మల్లప్ప, అంజిలప్ప, బాల్యానాయక్, రాముునాయక్, బాబ్యానాయక్, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# వికారాబాద్ టౌన్ సీఐగా ఆశమల్ల నాగరాజు

## సీఐ టంగుటూరి శ్రీను ఐజి కార్యాలయానికి బదిలీ





బాధ్యతలు స్వీకరిస్తున్న సీఐ నాగరాజు. ఎస్పీ కోటిరెడ్డికి బోకే అందజేస్తున్న సీఐ

వికారాబాద్,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి10)ఃవికారాబాద్ టౌన్ సీఐగా ఆశమల్ల నాగరాజు శనివారం బాధ్యతలు స్వీకరించారు.ఇది వరకు వికారాబాద్ టౌన్ సీఐ పనిచేసిన టంగుటూరి శ్రీను బదిలీపై ఐజి కార్యాలయానికి వెళ్లగా ఆయన స్థానంలో జోగిపేట సీఐగా పనిచేస్తున్న నాగరాజు వచ్చారు.వికారాబాద్ టౌన్ సీఐగా బాధ్యతలు స్వీకరించిన నాగరాజు జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ ఎన్.కోటిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందజేశారు.

# వాస్తవానికి దూరంగా తెలంగాణ 2024-25 బడ్జెట్

## మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు డా.మెతుకు ఆనంద్



వికారాబాద్,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి10)ః తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ 2024-25ను కాంగ్రెస్ ప్రభుత్వం శనివారం అసెంబ్లీలో (రూ.2,75,891 కోట్లు) ప్రవేశపెట్టారు అయితే ఇది వాస్తవానికి దూరంగా ఉందని, ఎన్నికల ముందు ప్రజలను ఆకర్షించడానికి ప్రకటించిన 6 గ్యారటీల అమలు ప్రశ్నార్థకంగా మారిందని వికారాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ విమర్శించారు.బడ్జెట్‌లో ఎక్కడ కూడా నిరుద్యోగ భృతిని ప్రస్తావించకుండా నిరుద్యోగులను రాష్ట్ర ప్రభుత్వం మోసం చేసిందన్నారు.రైతులకు రుణమాఫీ గురించి దాదాపుగా 40 వేల కోట్లు అంచనా అవుతుంది కానీ కాంగ్రెస్ ప్రభుత్వం కేటాయించిన బడ్జెట్ ఏ మాత్రం సరిపోయేదిగా లేదన్నారు.మహిళలకు గృహలక్ష్మి పథకంలో భాగంగా అందిస్తామని హామీ ఇచ్చిన రూపాయలు 2500/- లకు సంభందించి బడ్జెట్ లో ఎక్కడ ప్రత్యేకంగా ప్రస్తావించబడలేదని, అయితే 6 గ్యారంటీ లకు కేటాయించిన బడ్జెట్ లో నుండి మాత్రమే ఇవన్నీ సాధ్యపడవు అని ఆయన పేర్కొన్నారు

# స్పిరిచువల్ సొసైటీ ఆధ్వర్యంలో

## గ్రామ గ్రామాన ధ్యానంపై అవగాహన కార్యక్రమం



పరిగి రూరల్ న్యూస్ (ఫిబ్రవరి 10)ః ధ్యానం ద్వారా బిపి, షుగర్, వ్యాధులు నయం నిత్యజీవితంలో ఎదుర్కొనే అనేక ఒత్తిళ్ళతో ఎదుర్కొంటున్న హై బీపీ,లో బీపీ, గుండె జబ్బులు, షుగర్ వ్యాధులు ధ్యానం ద్వారా నయం అవుతాయని పిరమిడ్ స్పిరిచువల్ సొసైటీ ధ్యాన ప్రచార కార్యదర్శి బంగ్లా ఆంజనేయరెడ్డి ధ్యాన ప్రచారకర్త అమ్మపల్లి బాలకృష్ణారెడ్డిఅన్నారు భవిష్యత్తులో ఎలాంటి వ్యాధులు రాకుండా కాపాడుకోవచ్చని వారు అన్నారు. శనివారం నాడు మండలంలోని, నర్సాయిగూడ, పోల్కంపల్లి,, కాటిగూడ, కుదావన్పూర్, రావులపల్లి, గ్రామాలలో ప్రజలకు ధ్యాన శిక్షణ ఇచ్చి ధ్యానం వల్ల పొందే లాభాలపై అవగాహన కల్పించారు. ధ్యానం ద్వారా విశ్వశక్తి ప్రసారం జరిగే శరీరంలోని రెండు లక్షల 72,000 నాడులు శుభ్రపడతాయనివారు వివరించారు. నిత్యజీవితంలో ఒక గంట సేపు ధ్యానం చేయడం ప్రజలు ఒక దినచర్యగా మార్చుకోవాలని వారు సూచించారు. పిల్లలు చిన్నప్పుడు ధ్యానం చేస్తేచదువుల్లో ఎన్నో లాభాలు పొందుతారని జ్ఞాపకశక్తి మెరుగవుతుందని వారు అన్నారు.ధ్యానం చేయడం వల్ల ఆధ్యాత్మిక జీవితం అలవాటు పడుతుందని ఆత్మజ్ఞానం సిద్ధిస్తుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పిరమిడ్ సంస్థ సభ్యులు, నవీన్, లావణ్య, గుండం శైలజ రామచంద్రయ్య,శ్రీనివాస్, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## గృహజ్యోతి పథకాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలి

### విద్యుత్ శాఖ ఏఈ రమేష్ గౌడ్



కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఫిబ్రవరి 10):తెలంగాణ ప్రభుత్వం కల్పిస్తున్న ప్రజా పాలన- ఆరు గ్యారంటీల పథకాలలో భాగంగా గృహజ్యోతి పథకాన్ని అర్హులైన వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని విద్యుత్ శాఖ ఏఈ రమేష్ గౌడ్ తెలిపారు. మండల పరిధిలోని జైత్వారంలో శనివారం గృహజ్యోతి పథకంలో భాగంగా ఇంటికికి తిరిగి సర్వేచేసి లబ్దిదారులు రేషన్ కార్డు, విద్యుత్ సర్వీస్ నంబర్‌లు సేకరిస్తున్నామని ఆయన తెలిపారు. విద్యుత్ శాఖ సిబ్బంది మండలంలోని అన్ని గ్రామాలలో ఇంటింటికి తిరిగి వివరాలు సేకరిస్తున్నారని పేర్కొన్నారు. మండలంలో అర్హులైన వినియోగదారులు నమోదు చేసుకోవాలని ఏఈ రమేష్ గౌడ్ సూచించారు.

## గృహజ్యోతి కార్యక్రమానికి దరఖాస్తు చేసుకోవాలి

### బీజేఎంసీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూలపల్లి కృష్ణారెడ్డి



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 10) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో ప్రజలు గృహజ్యోతి కార్యక్రమానికి దరఖాస్తు చేసుకోవాలని కార్పోరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూలపల్లి కృష్ణారెడ్డి అన్నారు. అర్హులైన వారికి ప్రభుత్వం పథకాన్ని వర్తింపజేయడం జరుగుతుందని వివరించారు. ఈ మేరకు శనివారం ఆయన మాట్లాడుతూ.. కార్పోరేషన్ పరిధిలోని ప్రజలకు అన్ని కాలనీల ప్రజలు ప్రభుత్వం అమలు చేస్తున్న గృహజ్యోతి పథకాన్ని సద్వినియోగించుకోవాలన్నారు. ఈ మేరకు అర్హత కలిగిన వారు రేషన్ కార్డు, ఆధార్‌కార్డు, విద్యుత్ బిల్లులను తీసుకొని పీరంచెరువు విద్యుత్ కార్యాలయంలో అందించాలన్నారు.

## బీజేఎంసీలో ఆస్తి పన్ను చెల్లించి అభివృద్ధికి సహకరించాలి : కమిషనర్ బీ.శరత్‌చంద్ర



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 10) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ పరిధిలో ఆస్తి పన్నులను ప్రజలు చెల్లించాలని కార్పోరేషన్ కమిషనర్ బీ.శరత్‌చంద్ర అన్నారు. శనివారం కార్పోరేషన్ పరిదిలో ఆస్తి పన్నులు వసూలుకు స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా యూనిక్ గార్డెన్ వారు 2023-24 సంవ త్సరానికి ఆస్తి పన్ను రూ.3.92.394 ల చెక్కును కమిషనర్ బీ.శరత్‌చంద్రకు అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ఆస్తి పన్నులు చెల్లించని వారు త్వరగా చెల్లించి అభివృద్ధి చే యడానికి సహకరించాలని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ వీ.వేణుగోపాల్‌రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ జేవై భాస్కర్, బిల్ కలెక్టర్, వై.పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## అవిశ్వాసంలో విజయం తప్పని సరి

మణికొండ, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 10): మణికొండ పురపాలక సంఘంలో చైర్మన్ కస్తూరి నరేందర్ ఒంటెద్దు పొకడ వ్యవహార శైలిపై పార్టీలకతీతంగా కౌన్సిలర్లు అందరు ఒకే తాటిపై వచ్చి గత నెల జనవరి 30న మున్సిపాలిటీ సర్వసభ్య సమావేశంలో 19 మంది కౌన్సిలర్లు చైర్మన్ తో కలిపి హజరైతే అందులో 12 మంది కౌన్సిల్లో ప్రవేశపెట్టాలనుకున్న ఎజెండాను తిరస్కరించడం జరిగింది. మొదటగా పదిమందితో కూడిన అవిశ్వాస తీర్మానం కాపిని రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కి సమర్పించడం జరిగింది. తదుపరి జరిగిన కౌన్సిల్ సమవేశంలో మెజారిటీ సభ్యులు తిరుగుబాటు చేయడం రానున్న అవిశ్వాస తీర్మానం విజయానికి సంకేతం. ఇప్పటికే మెజారిటీ సభ్యుల విశ్వాసం కొల్పోయిన చైర్మన్ స్వచ్చందంగా పదవీవిరమణ చేస్తే బాగుంటుంది. మణికొండ పురపాలక సంఘంలో తీర్మాన ప్రక్రియ మొదలైన తరువాత కొద్దిమంది తన అనుకూలించే ఐక్యంగా ఉన్న మెజారిటీ కౌన్సిన్‌ను విడగొట్టివారిపై బురదజల్లే కార్యక్రమం జరుగుతుంది. కాని ఎవరు దోపిడి చేస్తున్నారో, ఎవరు దొపిడికి గురౌవుతున్నారో అన్న సంగతి ప్రజానికానికి తెలుసని అన్నారు. మా ధ్యేయం పార్టీలకతీతంగా మణికొండ మున్సిపల్‌లోని అవిశ్వాస తీర్మానాన్ని నెగ్గించుకొవడమే.

# గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహిస్తా

### -కేవీఆర్ తెలంగాణ ప్రాంతానికి చేసిన సేవ మరువలేనిది -చేవెళ్ల మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి





చేవెళ్ల, మేజర్‌న్యూస్( ఫిబ్రవరి 10) ః ప్రతిభ గల గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహిస్తానని చేవెళ్ల మాజీ ఎంపీ, బీజేపీ నేత కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. కొండా వెంకటరంగారెడ్డి,కొండా మాధవరెడ్డి పౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో చేవెళ్ల పార్లమెంట్ స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌పోటీలను శనివారం చేవెళ్లలోని కేవీఆర్ గ్రౌండ్‌లో ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కొండా రంగారెడ్డి తెలంగాణ ప్రాంతానికి చేసిన మేలు మరువలేనిదన్నారు. ఆయన పేరు మీదుగానే జిల్లా ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. తొలిదశ తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన రంగారెడ్డిని ప్రతి ఒక్కరు స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు మహేందర్ మాట్లాడుతూ.... యువతను ప్రోత్సహించడంలో కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అందరి కంటే ముందుంటారని తెలిపారు. క్రీడాకారులను ప్రోత్సహించాలన్న ఉద్దేశంతో టోర్నమెంట్ నిర్వహించడం శుభపరిణామం అన్నారు. యువత క్రీడల్లో రాణించాలని మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం అన్నారు. గెలుపోటములను సమానంగా స్వీకరించాలని తెలిపారు. ఓటమి చెందినప్పుడు కుంగిపోకుండా ఆత్మదైర్యంతో విజయం కోసం కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ప్రభాకర్‌రెడ్డి, రాందేవ్‌రెడ్డి, చేవెళ్ల అసెంబ్లీ కన్వీనర్ ప్రతాప్‌రెడ్డి, మొయినాబాద్ మండల అధ్యక్షులు మధుసూదన్‌రెడ్డి, నవాబుపేట్ మండల అధ్యక్షులు నరేందర్‌రెడ్డి, శంకర్‌పల్లి మండల అధ్యక్షులు రాములు, చేవెళ్ల మండల ప్రధానకార్యదర్శి అత్తెల్లి అనంత్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి వెంకట్‌రెడ్డి, బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ అల్లాడ శ్రీనివాస్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షులు వెంకట్‌రాంరెడ్డి, శర్వలింగం, కృష్ణగౌడ్, బీజేపీ సీనియర్ నాయకులు కుంచం శ్రీనివాస్, కిచ్చన్నగారి వెంకట్‌రెడ్డి, చీర శ్రీనివాస్, బీజేవైఎం మండల అధ్యక్షులు పత్తి సత్యనారాయణ, టౌన్ ప్రెసిడెంట్ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## వైద్య పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలి : పూలపల్లి కృష్ణారెడ్డి, తలారి ప్రేమ్‌కుమార్‌లు



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 10) : ప్రజలు ఉచిత వైద్య శిభిరాలను సద్వినియోగం చేసుకోవాలని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూలపల్లి కృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులు తలారి ప్రేమ్‌కుమార్‌లు అన్నారు. శనివారం బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని గంధంగూడ గ్రామంలో ఉచిత వైద్య శిభిరాన్ని ఆదిత్య మల్టీ స్పెషల్ క్లీనిక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన వారు నిర్వాహాకులు రాజారామ్, రవీందర్‌లతో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గంధంగూడ ప్రజలకు ఆసుపత్రి తరపున అందుబాటులో ఉండటం సంతోషంగా ఉందన్నారు. ఇలాంటి మరిన్ని కార్యక్రమాలను స్వయంగా చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ అధ్యక్షులు అంకం శ్రీనివాస్, బీజేపీ మహిళా అధ్యక్షురాలు శివనీల, కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు నవీన్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, ఎస్సీ సెల్ అధ్యక్షులు పీఎస్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు మేడ సుధాకర్, సీనియర్ నాయకులు భోగాల బాలకృష్ణ, భోగాల శోభ, అంగన్‌వాడీ టీచర్, శివసాయికాలనీ అధ్యక్షులు, వినయ్‌కుమార్, కార్యదర్శి డాక్టర్ శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన సీఐ బాబ్యా నాయక్‌కు సన్మానం



మంచాల, మేజర్ న్యూస్ (పిబ్రవరి 10) : నూతన సీఐగా నియమితులైన బాబ్యా నాయక్ కు శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు మాదగోని జంగయ్య గౌడ్ , బుగ్గ రాములు ఆధ్వర్యంలో కలిసి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలీసుల సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు పంబాల బుగ్గ రాములు, దాసరమోని రమేష్, తలారి కృష్ణ, కంబాలపల్లి బుగ్గ రాములు, బుట్టి జంగయ్య, నేనావత్ శ్రీనివాస్ నాయక్, బుట్టి కృష్ణ, ఎండి బురాన్ తదితరులు ఉన్నారు.

## అన్ని వర్గాల సమన్యాయం చేసే విధంగా బడ్జెట్

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : మాది ప్రజల ప్రభుత్వం.. ప్రజా అవసరాలకు అను గుణంగా అన్ని రంగాలని అభివృఎద్ధి పరిచే విధంగా బడ్జెట్ ఉంది అని పీసీసీ సభ్యులు డా. సత్యం శ్రీరంగం తెలిపారు. మార్పును కోరుతూ స్వేచ్ఛ సాధిం చుకున్న ప్రజానీకానికి నమస్కరిస్తూ భారత రాజ్యాంగ పీఠికను గుర్తు చేసుకు ంటూ సమానత్వమే మా ప్రభుత్వ లక్ష్యం అనే స్పూర్తితో అసెంబ్లీలో డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ భట్టి విక్రమార్క ఓటాన్ అకౌంట్ బడ్జెట్ 275891 కోట్లతో ప్రవేశపెట్టారు. ఈ బడ్జెట్ పేదలకు, నిరుద్యోగులకు, రైతులకు ఇలా అన్ని వర్గాల కు ఉపయో గపడేలా ఉందని డా. సత్యం శ్రీరంగం తెలియచేసారు.

## పాలమూరు న్యాయయాత్రను విజయవంతం చేద్దాం

### - గూడూరు మాజీ ఉపసర్పంచ్ దయానంద్ గుప్తా



కొత్తూరు, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 10): ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా సమ గ్రాభివృద్ధికి ఎఐసిసి కార్యదర్శి, కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన పాలమూరు న్యాయ యాత్ర ఆదివారం షాద్ నగర్ నియో జకవర్గం ఈశాన్యం మూల అయినటువంటి సిద్ధాపూర్ గ్రామంలో ప్రారం భించ బడుతుందని గూడూరు మాజీ ఉపసర్పంచ్ దయానంద్ గుప్తా తెలిపారు. న్యాయయాత్రలో భాగంగా ఉదయం 8 గంటలకు పూజా కార్యక్రమం నిర్వహించి వంశీచంద్ రెడ్డి యాత్ర ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. ఈమేరకు శనివారం దయానంద్ గుప్త మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ సిద్ధాపూర్ కు ఒక ప్రత్యేకత ఉందని, షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సిద్ధాపూర్ గ్రామంలో ఎన్నికల ప్రచారం చేపట్టి విజయం సాధించినట్లు తెలిపారు. న్యాయయాత్రలో భాగంగా వంశీచంద్ రెడ్డి, కాంగ్రెస్ నేతలతో కలిసి స్థానిక హనుమాన్ ఆలయంలో పూజ కార్యక్రమం నిర్వహించి ప్రచారం ప్రారంభించనున్నట్లు దయానంద్ గుప్త వివరించారు. న్యాయయాత్రను విజయవంతం చేసేందుకు కొత్తూరు మండలంలోని గూడురుతో పాటు అన్ని గ్రామాల కాంగ్రెస్ శ్రేణులంతా తరలిరావాలని ఆయన కోరారు.

# విశ్వకర్మల సమస్యల పరిష్కారం, హక్కులను సాధించుకుందాం

## విశ్వకర్మ ఆల్ ఇండియా ఫెడరేషన్ రాష్ట్ర ఇంచార్జ్ మాదారం శ్రీనివాసచారి


సమావేశంలో మాట్లాడుతున్న విశ్వకర్మ ఆల్ ఇండియా ఫెడరేషన్ రాష్ట్ర ఇంచార్జ్ మాదారం శ్రీనివాస చారి

కొడంగల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 10): విశ్వకర్మల సమస్యల పరిష్కారంతో పాటు హక్కులను సాధించుకునేందుకు కలిసికట్టుగా పని చేయాలని శ్రీ శ్రీ విరాట్ విశ్వకర్మ ఆల్ ఇండియా ఫెడరేషన రాష్ట్ర ఇంచార్జ్ మాదారం శ్రీనివాసచారి పిలుపునిచ్చారు. శనివారం స్థానిక మహాదేవ శివాలయం ఆవరణలో కొడంగల్ నియోజకవర్గ నూతన కమిటీ ఎన్నికకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నూతన కమిటీని తాలూకా అధ్యక్షుడు వడ్ల బ్రహ్మ య్యచారి, తాలూకా ఇంచార్జ్ వడ్ల రాఘవేంద్ర చారి, తాలూకా వర్కింగ్ ప్రసిడెంట్ వడ్ల రవీంద్రచారి, యూత్ ప్రసిడెంట్ రాజేశ్‌చారితో పాటు నాలుగు మండలాల అధ్యక్షులు, ఉపాధ్యక్షుల సమక్షంలో ఎన్నుకున్నారు. కమిటీ గౌరవ అధ్యక్షుడిగా వడ్ల వెంకటరాములు చారిని ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో విశ్వకర్మల సమస్యల పరిష్కారం, హక్కుల సాధన కోసం చర్చించారు. ఈ కార్యక్రమంలో కొడంగల్ మండల అధ్యక్షుడు దశరథచారి, దౌల్తాబాద్ మండల అధ్యక్షుడు వెంకట్ రాములుచారి, బొంరాస్‌పేట్ మండల అధ్యక్షుడు వెంకటేశ్‌చారి, దుద్యాల మండల అధ్యక్షుడు కాలప్పచారి తదితరులు పాల్గొన్నారు.

# సకల జనుల సంక్షేమ బడ్జెట్‌ను ప్రవేశ పెట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వందే

● పీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల రఘువీర్ రెడ్డి



ధారూర్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 10): తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలనలో ప్రజా రంజక బడ్జెట్ ప్రవేశ పెట్టడం జరిగిందని పీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల రఘువీర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సకల జనుల సంక్షేమ బడ్జెట్‌ను ప్రవేశ పెట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వందని అన్నారు. రాష్ట్రంలో మార్పు మొదలైంది అని త్వరలో మరో రెండు గ్యారంటీల అమలు జరగనుందని, పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయమైందని ఆయన తెలిపారు.

# పేకటా రాయుళ్ల అరెస్ట్...

పూడూరు,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి10):మండల పరిధిలోని రాంకచర్ల గ్రామ శివారులో శనివారం పేకటా ఆడుతున్న 5 గురిని అరెస్ట్ చేసి వారి నుంచి రూ.1300 నగదు సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ మధుసూధన్ రెడ్డి తెలిపారు.

# పంచాయతీరాజ్ రోడ్లకు నిధులు మంజూర్ కావడంతో హర్షం

## కాంగ్రెస్ పార్టీ దుద్యాల మండల అధ్యక్షుడు ఆవుటి శేఖర్


విలేకరులతో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆవుటి శేఖర్

బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 10): కొడంగల్ నియోజకవర్గంలో పంచాయతీరాజ్ రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం రూ.213 కోట్ల నిధులు మంజూర్ చేయడం హర్షణీయమని దుద్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆవుటి శేఖర్ తదితరులు అన్నారు. శనివారం వారు విలేకరులతో మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి సొంత నియోజకవర్గంలోని వివిధ మండలాల్లోని గ్రామాలకు బీటీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూర్ చేయడంతో ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగు పడనుందన్నారు. దుద్యాల మండలంలోని సంద్రకుంట తండా, దుద్యాల నుంచి నాచారం వయా అల్లిఖాన్‌పల్లి, ఎక్కచెరువు తండాలకు బీటీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరైనట్లు తెలిపారు.

# మెడికల్ కళాశాల విద్యార్థినిల హాస్టల్‌ను సందర్శించిన చైర్‌పర్సన్


విద్యార్థులతో మాట్లాడుతున్న చైర్‌పర్సన్.

వికారాబాద్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 10): వికారాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల రమేష్ శనివారం మెడికల్ కళాశాల విద్యార్థినిల హాస్టల్‌ను సందర్శించారు. హాస్టల్‌లో పలు సమస్యలు ఉన్నాయని తెలుసుకున్న చైర్‌పర్సన్ స్వయంగా అక్కడికి చేరుకొని సమస్యలను గుర్తించి త్వరలోనే వాటిని పరిష్కారానికి కృషి చేస్తామని హామి ఇచ్చారు.

# డి.ఈ.ఈ.సెట్ కోర్సులో చేరాడనికి ఈనెల 14న మరోసారి అవకాశం



● డైట్ కళాశాల ప్రిన్సిపల్ రామాచారి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 10): ఉమ్మడి రంగారెడ్డి, మేడ్చల్, వికరాబాద్ జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలలో డి.ఈ.ఈ.సెట్ 2023- 25 రెండు సంవత్సరముల కోర్సులో చేరాడనికి సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ కొరకు హాజరు కాని వారికి ఈనెల 14 న మరోసారి అవకాశం కల్పించడం జరుగుతుందని డైట్ కళాశాల ప్రిన్సిపల్ రామాచారి ఒక ప్రకటనలో తెలిపారు. డైట్ కాలేజీ వికారాబాద్ లో సర్టిఫికెట్స్ వెరిఫికేసన్ చేయబడునని, ఈనెల 15 నుంచి 17 వరకు వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకోవాలని, 22వ తేదీన సీట్లు కేటాయిస్తారని తెలిపినారు. 23 వ తేదీ నుంచి 26 వ తేదీ వరకు ఫీజు చెల్లించి, అలాట్మెంట్ లెటర్ తొ సీటు అలాట్ అయిన కళాశాలలో ఒరిజినల్ ధృవపత్రలను కళాశాలలొ సమర్పించి 28 లోగా రిపోర్ట్ చేయాలని రామచారి. ప్రిన్సిపాల్ గవర్నమెంట్ డైట్ రంగారెడ్డి జిల్లా వికారబాద్ తెలిపిపారు.

# బిజెపి గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులుగా గోవింద్ నాయక్



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 10): భారతీయ జనతా పార్టీ వికారాబాద్ జిల్లా గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడిగా ఉమ్మడి కుల్కచర్ల మండలానికి చెందిన గోవింద్ నాయకుని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షుడు మాధవరెడ్డి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా గోవింద్ నాయక్ మాట్లాడుతూ... నాపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతను తూచా తప్పకుండా పాటిస్తూ పార్టీ బలోపేతానికి, గిరిజనుల అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. పార్టీలో పని చేసిన ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు దక్కుతుందన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయాలైన వారిని పరామర్శించిన కేఎస్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు రాజేశ్వరమ్మ



దోమ, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 10): మండల పరిధిలోని మోత్కూరు గ్రామంలో కీ.శే. కొలుబాయ్ వెంకటయ్య కుమారులైన తిరుపతయ్య, శ్రీనివాస్ శుక్రవారం సాయంత్రం రాఘవపూర్ నుంచి మోత్కూరు గ్రామానికి బైకుపై వస్తున్న సమయంలో శివారెడ్డి పల్లి గేటు సమీపంలో వీరి బైకును లారీ ఢీకొట్టడం వలన కిందపడి గాయాలపాలైనారన్న విషయం తెలుసుకుని బాధితుల ఇంటికి వెళ్లి వారిని పరామర్శించి, మనో ధైర్యాన్ని నింపిన కాంగ్రెస్ నాయకురాలు కేఎస్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు రాజేశ్వరమ్మ. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆనంద్,లింగయ్య, షబ్బీర్,చాకలి నరసింహులుతదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను ప్రజలు వినియోగించుకోవాలి

★ పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి


ధరఖాస్తులను స్వీకరిస్తున్న దృశ్యం.

మేడిపల్లి మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 10): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను అర్హులైన పేద ప్రజలు వినియోగించుకోవాలని పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి అన్నారు. ఆరు గ్యారంటీలలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సిఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు గృహజ్యోతి పథకం 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ అమలులో భాగంగా పీర్జాదిగూడ తహసీల్దార్ కార్యాలయం దగ్గర ప్రజలు చేసుకుంటున్న దరఖాస్తు కేంద్రాన్ని సందర్శించిన అనంతరం వారు మాట్లాడారు. పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అర్హులైన పేద ప్రజలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభాకర్ రెడ్డి, రంజిత్ రెడ్డి, ముదిగొండ రమేష్, పవన్ గౌడ్, నాగేష్, సురేందర్ రెడ్డి, వంగూరి పరమేష్, సోమయ్య, దేవరాజ్, చాంద్ పాషా,, కరీం తదితరులు పాల్గొన్నారు.

# గృహజ్యోతి పథకం కింద ధరఖాస్తులు స్వీకరణ





దోమ, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 10): దోమ మండల పరిధిలో మోత్కూర్ గ్రామపంచాయతీ ఆవరణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 6 గ్యారంటీల పథకాలలో భాగంగా (కరెంట్) గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్లలో అర్హులైన లబ్ధిదారుల నుంచి ఎలక్ట్రిసిటీ సిబ్బందితో కలిసి కాంగ్రెస్ నాయకులు కేఎస్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు రాజేశ్వరమ్మ, గ్రామ సెక్రెటరీ రాములు ధరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆనంద్, లింగయ్య, కండక్టర్ మల్లయ్య, జమీల్, చెన్నయ్య,గోపాల్, రాఘవేందర్, చంద్రకాంత్, కైసర్, ఈడ్గి రవి, ఖయ్యూం, కృష్ణ, సుధాకర్, మల్లేష్, సారంగి, వెంకటయ్య,రాములు, రమేష్,చెన్నయ్య,లక్ష్మణ్, నరేష్, ఎలక్ట్రిసిటీ సిబ్బంది గ్రామస్తులుతదితరులు పాల్గొన్నారు.

## 16న గ్రామీణ భారత్ బంద్‌ను విజయవంతం చేయాలి



కరపత్రాలు పంపిణీ చేస్తున్న సీపీఎం నాయకులు

కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఫిబ్రవరి 10): దేశ వ్యాప్తంగా జరుగుతున్న ఈ నెల 16న గ్రామీణ భారత్ బంద్‌ను విజయవంతం చేయాలని రంగారెడ్డి జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు దుబ్బాక రాంచందర్, వ్యవసాయి కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు అంకగళ్ల కుమార్‌లు పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో కరపత్రాలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... బీజేపీ కేంద్ర ప్రభుత్వం ప్రమాద అంచు నుండి భారత రాజ్యాంగానికి కార్పోరేట్, మతోన్మాద, ఆర్థిక విధానాలను వ్యతిరేకించడానికి దేశ వ్యాప్త గ్రామీణ బంద్‌ను విజయవంతం చేయాలని వారు కోరారు. డాక్టర్ బీఆర్.అంబేద్కర్ రాసిన భారత రాజ్యంగం ప్రకారం కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం పదవులు అనుభవిస్తున్నారని, రాజ్యాంగాన్నే మనువాద సిద్ధాంతాన్ని తెచ్చే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. తల్లిపాలు తాగి రొమ్ము గుద్దిన చందంగా బీజేపీ విధానం ఉందని అన్నారు. ప్రజల్లో వ్యతిరేతను కప్పిపుచ్చుకోవడం కోసం శ్రీరాముని జపం చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం సంస్థలను, ప్రైవేట్ వ్యక్తులకు అప్పజెప్పే ప్రయత్నాలలో ఉన్నారన్నారు. మోది కార్మికుల, పేదవారి హక్కులను కాలరాస్తూ... మోయలేని భారం మోపింది కావును ఈ 16న బంద్ విజయవంతం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు బిజశ్రీనివాస్, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు రాయికంటి శేఖర్,గాదే సత్తయ్య తదిలరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలనలో గ్రామాల అభివృద్ధి

- యాచారంలో ఎన్ఆర్‌జిఎస్ నిధుల నుండి 55 లక్షలు నిధులు మంజూరు
- ఎమ్మెల్యే రంగారెడ్డికి ధన్యవాదాలు
- పిఎసిఎస్ మాజీ చైర్మన్ నాయిని సుదర్శన్ రెడ్డి
- కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పల భాస్కర్





యాచారం మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 10): కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో గ్రామపంచాయతీల అభివృఎద్ధి కోసం కృాఎషి చేస్తున్నారని మాజీ పిఎసిఎస్ చైర్మన్ నాయని సుదర్శన్ రెడ్డి. కాంగ్రెస్ పార్టీ ఉప్పల భాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం అనంతరం వారు మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో యాచారం గ్రామపంచాయతీకి సిసి రోడ్ల పనుల కోసం యన్ ఆర్ జి ఎస్ నిధుల నుండి 55 లక్షలు నిధులు మంజూరు చేయడం చాలా సంతోషకరమన్నారు. గత ప్రభుత్వంలో చేయలేని పనులను కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో గ్రామ పంచాయతీల అభివృఎద్ధి కోసం పాటుపడతామని నేతలు మాట్లాడారు. యాచారం గ్రామపంచాయతీ అత్యధికంగా నిధులు కేటాయించడం ఎమ్మెల్యేకి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రెడ్డి వెంకట్ రెడ్డి. పాశం జగదీష్. బి ఎల్ ఎన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో చేపట్టిన సీసీ రోడ్ల పనులను పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి



వికారాబాద్‌జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 10)ః మహాత్మా గాంధీ జాతీయ గ్రామిణ ఉపాధి హామీ పథకం కింద జిల్లాలోని అన్ని గ్రామాలలో కేటాయించిన సిసి రోడ్ల పనులను త్వరగా ప్రారంభించే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు. ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ సీసీ రోడ్ల నిర్మాణం, మహాలక్ష్మి పథకం కింద ప్రజాపాలనలో స్వీకరించిన దరఖాస్తుల పరిశీలన, ఆన్ లైన్ నమోదు తదితర అంశాలపై శనివారం జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి సంబంధిత అధికారులతో టెలికాన్ఫెరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ... మహాత్మా గాంధీ జాతీయ గ్రామిణ ఉపాధి హామీ పథకం కింద జిల్లాలో కేటాయించబడిన సీసీ రోడ్ల పనులను వెంటనే ప్రారంభించి ఫిబ్రవరి, 15 వరకు పూర్తిచేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. జడ్పీ సీఈఓ, డి ఆర్ డి ఓ, డిపిఓ, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు సమన్వయంతో పనిచేసి లక్ష్యాలను త్వరగా పూర్తి చేయాలని అన్నారు. ప్రజా పాలనలో భాగంగా మహాలక్ష్మి పథకం క్రింద రూ.500 లకే వంట గ్యాస్ సిలిండర్ ప్రభుత్వం అందించనున్న నేపథ్యంలో ప్రజాపాలన దరఖాస్తుల క్షేత్రస్థాయి పరిశీలన పారదర్శకంగా నిర్వహించాలన్నారు. తప్పుగా ఉన్న గ్యాస్ ఏజెన్సీ పేరు, కన్స్యూమర్ నెంబరు, రేషన్ కార్డ్ నంబర్ లాంటి వివరాలను ఆన్ లైన్ లో ఎలాంటి తప్పులు దొర్లకుండ ఈరోజు సాయంత్రం వరకు పొందుపరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు, రాహుల్ శర్మ, లింగ్యా నాయక్, వికారాబాద్, తాండూర్ ఆర్డీవోలు విజయకుమారి, శ్రీనివాసరావు, జిల్లా అధికారులు, ఎంపీడీవోలు, ఎంపీఓలు, తహసీల్దారులు, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

## రోడ్డు కోసం అగ్గనూర్ గ్రామస్తుల ధర్నా

- మాజీ సర్పంచ్ భీమప్ప జోక్యంతో సద్దుమణిగిన ధర్నా



యాలాల్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 10)ః మండల పరిధిలో శనివారం అగ్గనూర్ నుంచి ఎన్నెపల్లి గ్రామం వరకు 2 కిలోమీటర్ల ఆర్,అండ్,బి రోడ్డు నిర్మాణం కోసం ఎన్నికల ముందు 2 నెలల క్రితం బీటీ రోడ్డును తొలగించి కంకర పరిచి వదిలిపెట్టారు. వెంటనే బీటీ రోడ్డు పనులు మొదలు పెట్టాలని రోడ్డు కోసం అగ్గనూర్ గ్రామం రైతు వేదిక నుండి ఊరి బయట వరకు దాదాపు రెండు కిలోమీటర్ల బీటీ రోడ్డును దాదాపు 2 క్రితం జెసిబిలతో తీసేసారు. అప్పటి నుంచి ఆ రోడ్డును పూర్తిచేయకపోవడంతో కంకర మొత్తం తేలి పాదచారులు, వాహనదారులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే రోడ్డు పనులు ప్రారంభించేలా తాండూరు శాసనసభ్యులు బుయ్యాని మనోహర్ రెడ్డి కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు,కంకర తేలి వాహనాలు నడిచే టైంలో రాళ్లు ఎగరడం వలన దెబ్బలు తగులుతున్నాయని బషీరాబాద్, జుంటుపల్లి మార్గంపై దాదాపు మూడు గంటల పాటు గ్రామస్తులు పెద్ద ఎత్తున రాస్తారోకో చేయడంతో సంఘటన స్థలానికి ఎస్ఐ పోలీసులు చేరుకొని ధర్నా విరమింపచేశారు చేశారు. ఇండ్లల్లో మొత్తం దుమ్ము,ధూళితో నిండి ప్రజలు రోగాల బారిన పడుతున్నామని ఈ సమస్యకు కారణమైన రోడ్డు కాంట్రాక్టర్ పైన క్రిమినల్ కేసు నమోదు చేసి బ్లాక్ లిస్టులో పెట్టాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## విద్యార్థులు నైతిక విలువలు కలిగి ఉండాలి

- రాజేంద్రనగర్ అడిషనల్ డీసీపీ సాధన రేష్మి పెరుమాళ్



మాట్లాడుతున్న రాజేంద్రనగర్ అడిషనల్ డీసీపీ సాధన రేష్మి పెరుమాళ్



చేవెళ్ల, మేజర్‌న్యూస్( ఫిబ్రవరి 10) ః

విద్యార్థులు నైతిక విలువలు కలిగి ఉండాల ని రాజేంద్రనగర్ అడిషనల్ డీసీపీ సాధన రేష్మి పెరుమాళ్ అన్నారు. చేవెళ్ల మండల కేంద్రంలోని కేజీఆర్ గార్డెన్‌లో శ్రీచైతన్య జూనియర్, డిగ్రీ కళాశాల విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.... సమాజంలో చదువుకున్న వారికి విలువ ఎక్కువ ఉంటుందన్నా రు. చదువు వలనే సంస్కారం కీర్తి ప్రతిష్టలను పొందవచ్చన్నారు. మనం చదువుతే మన తల్లిదండ్రులకు మన గ్రామానికి మంచి పేరు వస్తుందని చెప్పారు. విద్యార్థులు సైబర్ నేరాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఆడపిల్లకు రక్షణ తనకు తానే తెచ్చుకోవాలని వివరించారు. ఎవరికి ఎలాంటి సమస్యలు వచ్చిన తక్షణమే 100కు కాల్ చేయాలన్నారు. ట్రాఫిక్ రూల్స్ ప్రతి ఒక్కరు పాటించాల ని, రోడ్డుపై వెళ్తుంటే తగు జాగ్రత్తలు తీసుకుని హెల్మెట్ ధరించి వెళ్లాలన్నారు. విద్యార్థులందరూ మంచిగా చదువుకోవాలని సూచించారు. శ్రీచైతన్య కళాశాలకు మంచిపేరు తెచ్చి స్టేట్‌లో మంచిర్యాంకులు రావాలని తెలిపారు. చేవెళ్ల ఏసీపీ పి.ప్రశాంత్‌రెడ్డి మాట్లాడుతూ....ఈ సమాజంలో మంచి ప్రవర్తన గల్లా మానవులే మహానీయులుగా ఎదుగుతారని, భవిష్యత్ తరాలకు దేవుళ్లుగా కొలుస్తారని, మనకు గౌరవాన్ని తెచ్చేది చదువు ఒకటే అన్నారు. ఈకార్యక్రమంలో సీఐ లక్ష్మారెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ శేఖర్, డైరెక్టర్లు శ్రీకాంత్, మనోహర్‌రెడ్డి, రఘుపతిరెడ్డి, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## పంచాయతీ రోడ్లకు రూ.213 కోట్ల నిధులు మంజూర్

### హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ నాయకులు

బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 10): కొడంగల్ నియోజకవర్గంలోని బొంరాస్‌పేట్, కొడంగల్, దౌల్తాబాద్, మద్దూర్, కోస్గి, దుద్యాల, కొత్తపల్లి, గుండుమాల్ మండలాల్లోని పంచాయతీరాజ్ రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం రూ.213 కోట్ల నిధులు మంజూర్ చేసింది. దీంతో శనివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి సొంత నియోజకవర్గం అభివృద్ధికి నిధులు మంజూర్ చేయడం హర్షణీయం అన్నారు. బొంరాస్‌పేట్, దుద్యాల మండలాల్లోని వివిధ గ్రామాలకు బీటీ రోడ్ల నిర్మాణం కోసం రూ.38 కోట్ల 61 లక్షల 70వేలు నిధులు మంజూరైనట్లు తెలిపారు. ఎన్నో ఏళ్ల కల ప్రభుత్వం నిధులు మంజూర్ చేయడంతో నెరవేరనుందన్నారు. రోడ్ల నిర్మాణంతో ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగు పడనుందన్నారు. సమావేశంలో మండల అధ్యక్షుడు నర్సిములుగౌడ్, ఆవుటి శేఖర్, నాయకులు రాజేశ్‌రెడ్డి, మెరుగు వెంకటయ్య, అంజిల్‌రెడ్డి, మల్లికార్జున్, సంతోష్‌కుమార్, నర్సిములుయాదవ్, ఖాజమైనోద్దీన్, భీమయ్య గౌడ్, రాములు, క్రిష్ణ, కిష్టప్ప, శ్రీశైలంగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## కేజీబీవీ, ఎస్ఎస్ఏ ఉద్యోగులకు జీతాలు వెంటనే చెల్లించాలి : తపస్



దోమ, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 10): తెలంగాణ ప్రభుత్వం వెంటనే కేజీబీవీ, ఏస్ ఏస్ ఏ ఉద్యోగులకు జీతాలు చెల్లించాలని తపస్ పరిగి నియోజకవర్గ ఇంచార్జి రమేష్ యాదవ్ ప్రభుత్వానికి కోరారు. వారికి గత కొన్ని నెలలుగా జీతాలు సరిగ్గా రాక ప్రతి నెల వుండే ఈఏంఐలు కట్టడానికి కుటుంబ నిర్వహణ కు చాలా ఇబ్బందులు అవుతున్నాయ అన్నారు. కొత్త ప్రభుత్వం ఒకటవ తేదీనే జీతాలు ఇస్తామని హామీ యిచ్చిన కూడా జీతాలు రావడం లేదని అన్నారు. ఈ నెల జీతం ఇప్పటి వరకు కూడా పడలేదని ఉద్యోగులు ఆవేదన చెందుతున్నారు అని అన్నారు. కావున ముఖ్యమంత్రి స్పందించి వారికి కూడా సకాలంలో జీతాలు చెల్లించాలని వారు కోరారు.

## సునీతమ్మ వెంటే మేము...

★కోట్‌పల్లి బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు నరేందర్ రెడ్డి



కోటపల్లి,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి10): ప్రస్తుతం కొనసాగుతున్న వికారాబాద్ జిల్లా జడ్పీ చైర్పర్సన్ పట్నం సునీత మహేందర్ రెడ్డి వెంటే మేము ఉంటామని కోటపల్లి మండల టిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ పట్నం దంపతులు త్వరలో కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్నారని... పట్నం దంపతులు ఏ పార్టీలో చేరిన వారి వెంటే మేము నడుసా మని ఆయన అన్నారు. మచ్చలేని నాయకురాలు సునీత మహేందర్ రెడ్డి ఏ పార్టీలోకి వెళ్లిన ప్రజాదరణ అమితంగా ఉంటుందని సంతోషం వ్యక్తం చేశారు. త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి చేవెళ్ల ఎంపీ టికెట్ సునీత మహేందర్ రెడ్డి కే వస్తుందని ఖచ్చితంగా భారీ మెజారిటీతో గెలవడం ఖాయమని సంతోషం వ్యక్తం చేశారు.

## అనుమానాస్పదస్థితిలో వ్యక్తి మృతి





కొందుర్గు, మేజర్ న్యూస్ ( ఫిబ్రవరి 10) : అనుమానస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన కొందుర్గుపోలీస్‌స్టేషన్ పరిధిలో పర్వాతాపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం పర్వతాపూర్ గ్రామానికి చెందిన కాశ నర్సింహులు అనే వ్యక్తి తనకు తెలసిన ఇద్దరు వ్యక్తులు కాశ మల్లయ్య, కాశ అనంతయ్యతో కలిసి గ్రామ శివారులోని మంజులకుంట చెరువులోకి చేపలు పట్టడానికి శుక్రవారం సాయంత్రం వెళ్ళారు. శనివారం సాయంత్రం చెరువులో ఓ వ్యక్తి శవమైతెలారు. ఈ క్రమంలో కాశ నర్సింహులు చెరువులో మునిగిపోయి మృతి చెందగా సమాచారం తెలుసుకున్న గ్రామస్తులు, పోలీసులు మృతి చెందిన కాశ నర్సింహులును వెలికి తిశారు. ఈ సంఘటన పై మృతుని బార్య ఫిర్యాదు మెరకు కేసు నమోదుచేసి దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు. చెరువులో తానే మునిగి పోయాడా లేక మరి ఇతర కారణాలు ఉన్నాయా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## డాక్టర్ వీడియో సాంగ్ షుటింగ్‌ను క్లాప్ కొట్టి ప్రారంభిస్తున్న ఉప్పల శ్రీనివాస్ గుప్తా

ఎల్ బి నగర్, మేజర్ న్యూస్ : జాతీయస్థాయిలో డాక్టర్ సాంగ్ గుర్తింపు పొందాలని రాష్ట్ర పర్యాటక శాఖ అభివృాఎద్ధి మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త పేర్కొన్నారు. విలక్షన దర్శకుడు డాక్టర్ విసి. ఆదిత్య రచన, దర్శకత్వంలో డాక్టర్ జి.నాగమణి నిర్మాణములో డాక్టర్ జి.నరసింహారావునేత, డాక్టర్ సందీప్ ప్రధాన పాత్రలో నటించిన సందేశాత్మక డాక్టర్ వీడియో సాంగ్ షూటింగ్ శనివారం నాగోల్ లో డాలీ జిమ్ లో తొలి క్లాప్ కొట్టి వీడియో సాంగ్ షూటింగ్ ను ఉప్పల శ్రీనివాస్ గుప్త ప్రారంభించారు.

## తెలంగాణ ప్రయోజనాలను ఢిల్లీకి తాకట్టు పెట్టిన కాంగ్రెస్

### మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి



ఇబ్రహీంపట్నం,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 10): తెలంగాణ ప్రజల ప్రయోజనాలను ఢిల్లీ పాలకులకు కాంగ్రెస్ పార్టీ తాకట్టు పెడుతున్నదని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. ఇబ్రహీంపట్నం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య నేతలు,మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దక్షిణ తెలంగాణ ప్రాంతాన్ని ఎడారిగా మార్చేలా కృాఎష్ణ ప్రాజెక్టులను కేఆర్ఎంబి కి అప్పగించడం కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన ఘోరమైన తప్పిదమని అన్నారు. గత పది సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం ఎంత ఒత్తిడి చేసిన కేసీఆర్ ప్రభుత్వం ప్రాజెక్టుల అప్పగింతకు ఒప్పుకోలేదని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నెల రోజులలోపే కేఆర్ఎంబి కి ప్రాజెక్టులు అప్పగించి తెలంగాణ ప్రజలకు తీరని ద్రోహం చేసిందని పేర్కొన్నారు. కృాఎష్ణ,గోదావరి నది జలాలు తెలంగాణలోని ప్రతి ఎకరానికి చేరేలా కేసీఆర్ ప్రభుత్వం కాళేశ్వరం, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాలను పూర్తి చేసిందని తెలిపారు. పాలమూరు ఎత్తిపోతల పథకంలో కాలువలు తొవ్వడం ఒక్కటే మిగిలిందని, 12 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని సూచించారు. ఈ తరుణంలో ప్రాజెక్టులను కేంద్రానికి అప్పగిస్తే ప్రాజెక్టు చేపట్టిన ప్రయోజనం లేకుండా పోతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం పాలమూరు ప్రాజెక్టులో చివరి ఆయకట్టుగా ఉంటుందని, రాచకొండ ఎత్తిపోతలతో కావాల్సినన్ని సాగునీళ్లు వస్తాయని అన్నారు. ఇప్పుడు ఈ పథకాలకు నీటిని కేంద్రం నుండి అడుక్కునే పరిస్థితి కాంగ్రెస్ పాలకులు తీసుకురావడం సిగ్గుచేటు అని అన్నారు. దీనికి నిరసనగా బీఆర్ఎస్ పార్టీ తిరుగులేని ప్రజా ఉద్యమానికి శ్రీకారం చుట్టిందని ఈనెల 13న చలో నల్లగొండ పోరు సభకు రైతులు, పార్టీ కార్యకర్తలు తెలంగాణ వాదులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని మంచి రెడ్డి కిషన్ రెడ్డి పిలువునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సత్తు వెంకటరమణ రెడ్డి ,ఎంపీపీ కృాఎపేష్, మండల పార్టీ అధ్యక్షులు బుగ్గరాములు, చీరాల రమేష్ ,కిషన్ గౌడ్, మున్సిపల్ అధ్యక్షులు కొప్పు జంగయ్య, పాశం దామోదర్ , మడుపు వేణుగోపాల్ రావు,కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ఆటో, క్యాబ్ డ్రైవర్ల దేశవ్యాప్త సమ్మె పోస్టర్ ఆవిష్కరణ

### - పోస్టర్ ఆవిష్కరించిన మల్లెపల్లి జగన్మోహన్ రెడ్డి



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : తెలంగాణ మోటార్ ట్రాన్స్పోర్ట్ , తెలంగాణ డైవర్స్ అండ్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎల్బీనగర్ చౌరస్తాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం విధానాలకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు. హిట్ అండ్ రన్ మరియు ఆటో, క్యాబ్, డ్రైవర్ల సమస్యలను పరిష్కారించాలని డిమాండ్ చేస్తూ ఈనెల ఫిబ్రవరి 16 న దేశవ్యాప్తంగా చేపట్టిన బంద్ పోస్టర్ ను ఎల్బీనగర్ చౌరస్తాలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ డైవర్స్ అండ్ ఓనర్స్ అసోసియేషన్ మోటార్ ట్రాన్స్పోర్ట్ గౌరవ అధ్యక్షులు మల్లెపల్లి జగన్మోహన్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. డ్రైవర్ల భవిష్యత్తుపై ప్రభావం చూపే హిట్ అండ్ రన్ చట్టాన్ని రద్దు చేయాలని కోరారు. మన రాష్ట్రంలో ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం ద్వారా నష్టపోతున్న ఆటో, క్యాబ్ డ్రైవర్లను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే ఆటో, క్యాబ్ డ్రైవర్లకు మీటర్ల రేట్లు పెంచాలని, ఆటో, క్యాబ్ రవాణా రంగ కార్మికుల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించినట్టుగా ఇఎస్ఐతో కూడిన మోటార్ ట్రాన్స్పోర్ట్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి, ఆటో, క్యాబ్ టాక్సీ లకు ఇన్సూరెన్స్ ప్రభుత్వమే చెల్లించాలి, మహాలక్ష్మి పథకం ద్వారా గిరాకీ లేకుండా నష్టపోయిన ఆటో, క్యాబ్ డ్రైవర్లకు నెలకు పదివేలు సహాయాన్ని ప్రకటిస్తూ బడ్జెట్లో పొందుపరచాలనీ కోరారు. 50 సంవత్సరాలు నిండిన ఆటో, క్యాబ్ డ్రైవర్లకు గీత నేత కార్మికులకు ఇచ్చినట్టుగా ప్రభుత్వమే పింఛన్ ఇవ్వాలనీ చెప్పారు. అక్రమంగా తిరుగుతున్న ఓలా, ఉబర్, రాపిడో టూవీలర్ వెంటనే నిషేధిం చాలి,ఫైనాన్సర్ దళారుల దోపిడీని అరికట్టడంతో పాటు , ఇతర డిమాండ్లను పరిష్కారించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆటో, క్యాబ్, డ్రైవర్ల బందును దేశవ్యాపిత బంద్ మోటార్ ట్రాన్స్పోర్ట్ కార్మికులు జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ డైవర్స్ అండ్ ఓనర్స్ అసోసియేషన్ మోటార్ ట్రాన్స్పోర్ట్ రాష్ట్ర అధ్యక్షులు దూపం అంజనేయులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్టాల ప్రేమ్ చందర్ రెడ్డి, సలహాదారులు మొగిలి ఈశ్వరయ్య, సోషల్ మీడియా కన్వీనర్ కొడుపూరి శ్రీశైలం, సురేందర్ రావు, జాయింట్ సెక్రెటరీ వెంకట్ రెడ్డి, తాటికొండ రవికుమార్, సుధాకర్, నాగింద్రప్ప, పాండు, తదితరులు పాల్గొన్నారు.

## సూర్య ది గ్లోబల్ స్కూల్‌లో ప్రారంభమైన సెస్టోబాల్ జాతీయ స్థాయి పోటీలు



చందానగర్,మేజర్ న్యూస్ : 4 సెస్టోబాల్ ఫెడరేషన్ కప్ 2024 అమీన్పూర్ లోని సూర్య ది గ్లోబల్ స్కూల్ లో శనివారం ప్రారంభమయ్యాయి. పాఠశాల సీనియర్ ప్రిన్సిపాల్, ట్రస్టీ లక్ష్మి ధరిత్రి, ఇండియా సెస్టోబల్ సెక్రెటరీ మహమ్మద్ అఖిబ్ లు ముఖ్య అతిధులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులకు చదువులతోపాటు క్రీడలతో శారీరక, మానసిక ఉల్లాసం చేకూరుతాయన్నారు. రెండు రోజులపాటు జరిగే సెస్టోబాల్ ఫెడరేషన్ కప్ 2024 దేశంలోని 14 రాష్ట్రాల నుండి పది పురుషుల జట్లు మరియు ఎనిమిది మహిళల జట్లు పోటీ పడుతున్నట్లు తెలిపారు. కాగా 300 మంది క్రీడాకారులకు పాఠశాలలో భోజన వసతి సౌకర్యాలను ఏర్పాటు చేసినట్లు తెలంగాణ సెస్టోబాల్ అధ్యక్ష కార్యదర్శులు జక్కుల దామోదర్ రావు, ఓదేలు యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సెస్టోబాల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాదాడివిరాట్ అధిక జయపాల్ రెడ్డి, ఎడపల్లి అనిల్, చంద్రశేఖర్, తెలంగాణ రిఫరీ బోర్డు చైర్మన్ సత్యనారాయణలు పాల్గొన్నారు. ఆదివారం జరిగే ముగింపు వేడుకలో విజేతలకు బహుమతులు అందజేయనున్నట్లు వారు తెలిపారు.

## బాక్సింగ్ పోటీలలో గోల్డ్ మెడల్

మియాపూర్,మేజర్ న్యూస్ : బెంగ ళూరులో నిర్వహించిన కేలో ఇండియా ఆర్ ఇ సి సదరన్ ఓపెన్ టాలెంట్ హంట్ బాక్సింగ్ ఛాంపియన్షిప్‌లో మియాపూర్ కి చెందిన మహంకాళి. ఆదిత్య మౌర్యకు గోల్డ్ మెడల్. మియా పూర్ లోని శ్రీ వశిష్ట జూనియర్ కాలేజీ లో చదువు తున్న మహ ంకాళి. ఆదిత్య మౌర్య నేషనల్ లెవల్లో బెంగళూరులో నిర్వహిం చిన కేలో ఇండియా ఆర్ ఏ సి సదరన్ ఓపెన్ టాలెంట్ హంట్ బాక్సింగ్ ఛాంపియన్షిప్ లో 80 కేజీల విభాగంలో గోల్డ్ మెడలను సాధిం చాడు. గోల్డ్ మెడల్ సాధించిన ందుకు కుటుంబ సభ్యులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.